మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఆగష్టు, 2025 సంపుటి 15 , సంచిక 3

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL LOFT

ASBL LOFT



# EVERYDAY LIVING MADE EASY


A NEIGHBOURHOOD EFFORTLESSLY CONNECTED WITH REST OF THE CITY

ASBL LOFT

LUXURY 3BHKS AT ₹1.84 Cr

## Nearby Landmarks

- LARGEST GOOGLE OFFICE
- LARGEST AMAZON OFFICE
- CONTINENTAL HOSPITAL
- WIPRO CIRCLE
- KEYSTONE INTERNATIONAL SCHOOL
- MYSCAPE JUNCTION




20+ IT Parks

8+ International Schools

11+ Entertainment Zones

5 mins from — ORR, ISB Road & Wipro Circle

10 mins from — Hitec City

15 mins from — Raidurg Metro Station

30 mins from — Airport

080 471 09111

https://asbl.in/loft

TS RERA: P02400006761

79th INDIA INDEPENDENCE DAY

మహా సిటీ

The Global Digital Telugu News Paper for NRI's

# నమస్తే NRI .నెట్

ఆగష్టు, 2025 సంపుటి 15 , సంచిక 3

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

15th August HAPPY INDEPENDENCED



విజయవంతమైన మోదీ మాల్దీవుల పర్యటన 4వ పేజీలో...




సింగపూర్ పర్యటన విజయవంతం...45వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు 7వ పేజీలో...



అమెరికాలో ఘనంగా టీటీఎ... బోనాల వేడుకలు 10వ పేజీలో...




మాటా ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు 8 పేజీలో...




హాంకాంగ్‌లో కార్గిల్ విజయ్ దివస్ 12వ పేజీలో...



స్టార్ హీరో హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ వార్ 17వ పేజీలో...



పంచ మహా సహస్రావధాని డా. మేడసాని మోహన్ గారిచే సింగపూర్‌లో రామాయణ ప్రవచనామృతం 16వ పేజీలో...



# విజయవంతమైన మోదీ మాల్దీవుల పర్యటన

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల మాల్దీవుల రాజధాని మాలెలో పర్యటించారు. ఆయన పర్యటనతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మళ్లీ పటిష్టంగా మారాయి. మాల్దీవులకు వచ్చిన ప్రధాని నరేంద్రమోదీకి అధ్యక్షుడు మొహమద్ ముయిజ్జు స్వయంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాల్దీవుల రక్షణ శాఖ భవనంపై ప్రధాని మోడీ భారీ చిత్రాన్ని ఏర్పాటు చేశారు. అద్దు నగరంలో భారీ రోడ్లు, డ్రైనేజీ ప్రాజెక్టులను మోడీ, ముయిజ్జు కలిసి ప్రారంభించారు. గతంలో వివాదాలు తలెత్తినా, మాల్దీవులతో సంబంధాలను మెరుగుపరచుకునేందుకు ప్రధాని మోదీ ప్రయత్నించారు. ఇరు దేశాల మధ్య సత్సంబంధాల పునరుద్ధరణలో భాగంగా మాల్దీవులకు రూ.4,850 కోట్ల రుణ సాయాన్ని మోదీ ప్రకటించారు. ఇది మాల్దీవుల ఆర్థిక ఇబ్బందులను తొలగించడంలో సహాయపడుతుంది. పొరుగు దేశాలకు భారత్ ప్రాధాన్యతనిస్తుందని మోదీ స్పష్టం చేశారు.

భారతీయులు ఎక్కువగా వెళ్లే టూరిస్ట్ ప్లేస్ ఏది అనగానే మాల్దీవ్స్ పేరు చెప్పేవారు. అయితే గతేడాది మార్చిలో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన విబేధాలు వెలుగు చూశాయి. డ్రాగన్ దేశం అండ చూసుకుని.. మాల్దీవ్స్ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ఇండియాపై విద్వేషం వెళ్లగక్కారు. భారత్‌కు చెందిన మిలిటరీ సిబ్బంది తమ దేశంలో ఉండకూడదని.. అసలు వారు తమ భూభాగంలో తిరగడానికి వీలు లేదంటూ అల్టిమేటం జారీ చేశారు. దీంతో చిర్రెత్తుకొచ్చిన ఇండియన్స్.. సోషల్ మీడియా వేదికగా బాయ్‌కాట్ మాల్దీవ్స్ పిలుపునిచ్చారు. సినీ, రాజకీయ సెలబ్రిటీలు దీనికి మద్దతిచ్చారు. చాలా మంది మాల్దీవ్స్ పర్యటనను రద్దు చేసుకున్నారు. పర్యాటక ఆదాయం మీదనే ప్రధానంగా ఆధారపడే మాల్దీవ్స్‌కు ఇండియన్స్ బాయ్‌కాట్ దెబ్బ గట్టిగానే తగిలింది. దీంతో ఆ దేశం దిగొచ్చి క్షమాపణలు చెప్పింది. ఆ తర్వాత 2024, అక్టోబర్‌లో మాల్దీవ్స్ అధ్యక్షుడు భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మహమ్మద్ ముయిజ్జు భారత్ తమకు విలువైన స్నేహితుడని తెలిపారు. ఈ పర్యటన తర్వాత ఇరు దేశాల మధ్య పరిస్థితులు చక్కబడ్డాయి. ఈక్రమంలో మాల్దీవులకు వచ్చిన భారత ప్రధానికి అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ఘన స్వాగతం పలికారు. మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో పాటుగా ఇరు దేశాల మధ్య మైత్రి బంధం ప్రారంభం అయి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన జరిగింది. ఇరు దేశాధ్యక్షుల మధ్య ద్వైపాక్షిక సంప్రదింపులు జరిగాయి. రక్షణ, వాణిజ్య, మౌలిక సదుపాయాల రంగాల్లో ఇరు దేశాల పరస్పర సహకారంపై మోదీ, ముయిజ్జు సంప్రదింపులు జరిపారు.

విబేధాలు ముగిసిన తర్వాత ఇరు దేశాల మధ్య పాత బంధాన్ని పునరుద్ధరించేందుకు ప్రధాని మోదీ చేపట్టిన ఈ పర్యటనలో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాల్దీవులకు రూ 4,850 కోట్ల రుణాన్ని ప్రకటించారు. అలానే మాల్దీవుల వార్షిక రుణ చెల్లింపుల మొత్తాన్ని 40 శాతం వరకు కుదిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న మాల్దీవులకు మోదీ ప్రకటన భారీ ఊరట కలిగించనుంది. భారత్ తన పొరుగున ఉన్న దేశాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ.. మహాసాగర్ విధానంలో మాల్దీవులది ప్రముఖ స్థానమని మోదీ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ముయిజ్జు నాకు స్వాగతం పలకడానికి స్వయంగా ఎయిర్‌పోర్ట్‌కి రావడం నన్ను కదిలించింది అని చెప్పుకొచ్చారు. 2023లో అధికారంలోకి వచ్చిన ముయిజ్జు చైనా అండ చూసుకుని"ఇండియా ఔట్" విధానాన్ని అనుసరించారు. ఈక్రమంలో మోదీ మాల్దీవ్స్ పర్యటనను ఒక దౌత్య విజయంగా భావిస్తున్నారు. మాల్దీవుల రక్షణ కార్యాలయంపై మోదీ భారీ చిత్రాన్ని ప్రదర్శించడం ఈ టూర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ప్రధాని మోదీకి చైనా ఆహ్వానం



భారత్ – చైనా దేశాల మధ్య సంబంధాల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ నెలాఖరులో టియాంజిన్ నగరంలో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ కి చైనా అధికారికంగా ఆహ్వానం పలికింది. 2020లో గల్వాన్ లోయ లో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధాని మోదీ తొలిసారి చైనాలో పర్యటించనున్నారు.ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు భారత ప్రధాని మోదీ హాజరుకానున్న విషయాన్ని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ధృవీకరించారు.



# భారత్-రష్యా బంధం..ఐ డోంట్ కేర్: ట్రంప్ కీలక వ్యాఖ్యలు

భారత్–రష్యా బంధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పించారు. భారత్ వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్, భారత్–రష్యా మధ్య సన్నిహిత సంబంధాలు, అధిక వాణిజ్యం ఒప్పందాలపై తీవ్రంగా విమర్శించారు. భారత్–రష్యా లావాదేవీల గురించి తాను పట్టించుకోనని, రష్యాతో భారత్ ఏం చేస్తుందో తనకు అనవసరమని అన్నారు. అమెరికా చాలా ఎక్కువ సుంకాల కారణంగా భారత్ తో తక్కువ వ్యాపారం చేసిందని, భారత్ సుంకాలు ప్రపంచంలో అత్యధికంగా ఉన్నాయని ట్రంప్ అన్నారు.భారత్ రష్యాతో ఏమి చేస్తుందో నాకు ముఖ్యం కాదు. రెండు దేశాలు కలిసి తమ ఆర్థిక వ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయి. రష్యా– అమెరికా కలిసి ఎటువంటి వ్యాపారం చేయవు. దానిని అలాగే ఉంచుదాం అని ట్రంప్ పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై మా పోరాటం ఆగదు...రేవంత్ రెడ్డి



తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో తమకున్న కమిట్ మెంట్ ను జాతీయ స్థాయిలో చూపించుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ సర్కారు నడుం బిగించటం తెలిసిందే. ఇందులో భాగంగా దేశ రాజధాని ఢిల్లీ వేదికగా.. భారీ ధర్నాను నిర్వహించింది. ఈ మహా ధర్నాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు పార్టీ ప్రజాప్రతినిధులంతా ఈ కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకుని ఢిల్లీకి వెళి&ళ ధర్నాలో పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ, బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లులు గత నాలుగు నెలలుగా కేంద్రం మరియు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని, దీనిపై రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ఈ పోరాటం జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు.

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లకు ప్రధాన శత్రువు ప్రధాని నరేంద్ర మోదీయేనని ఆరోపించారు. 'మోదీ మెడలు వంచైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం' అని ఆయన శపథం చేశారు. తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుంటే కేంద్రానికి కడుపు మంట ఎందుకని ఆయన ప్రశ్నించారు. 'మా డిమాండ్‌ను ఆమోదిస్తారా, లేక రాహుల్ గాంధీని ప్రధానిగా చేసి సాధించుకోవాలా?' అని ఆయన మోదీకి సవాల్ విసిరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ మరియు బీజేపీ నాయకులపై కూడా విమర్శలు గుప్పించారు. తమ ధర్నాను 'డ్రామా' అని విమర్శించిన కేటీఆర్‌పై ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ పేరులోనే 'డ్రామా' ఉందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకులు కూడా మోదీతో కలిసి బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణతో పేగుబంధం తెగిపోయిందా అని ప్రశ్నిస్తూ, ధర్నాకు వారు ఎందుకు రాలేదని నిలదీశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాతే కులగణన చేపట్టి చరిత్ర సృష్టించామని, ఇది దేశానికి రోల్ మోడల్ అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీని గద్దె దించుతామని ఆయన స్పష్టం చేశారు.వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో చేపట్టిన ధర్నాను పురస్కరించుకుని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్విట్టర్ వేదికగా ఆయన స్పందిస్తూ, ఇది కేవలం తెలంగాణకు సంబంధించిన పోరాటం మాత్రమే కాదని, భారతదేశంలోని అట్టడుగు వర్గాల ప్రజలందరినీ సమానత్వంలో భాగం చేసేందుకు జరుగుతున్న సామూహిక పోరాటమని అన్నారు. ఈ చట్టం సామాజిక న్యాయానికి ఒక కొత్త అధ్యాయం అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. %దీజ% రిజర్వేషన్ల చట్టం ద్వారా అణగారిన వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా సమానమైన భాగస్వామ్యం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ నమ్మతోంది. రాహుల్ గాంధీ తన ట్వీట్‌లో, బిసి రిజర్వేషన్ల చట్టం సామాజిక న్యాయానికి ఒక నాంది పలుకుతుందని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు కూడా అధికారంలో భాగస్వామ్యం, ఆర్థిక పురోగతి లభించాలనేదే ఈ పోరాటం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. కాంగ్రెస్ పార్టీ ఈ ధర్నా ద్వారా బీసీ రిజర్వేషన్ల ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వానికి, దేశ ప్రజలకు తెలియజేయాలని ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నం ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు లభించేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కోరారు.

మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊహించనిప్రశంసలు దక్కాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు చేసి.. రాష్ట్రపతికి పం పించిన విషయం తెలిసిందే. అయితే.. రాష్ట్రపతి దీనికి ఆమోద ముద్ర వేయలేదు. దీంతో కేంద్రంలోని మోడీ సర్కారు వైఖరిని ఎండగడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు.. జంతర్ మంతర్ వద్ద ధర్నాకు దిగారు. ఈ ధర్నాకు.. ఇండి కూటమిలో మిత్రపక్షాలుగా పార్టీల నాయకులు మద్దతు తెలిపారు.



# తయారీ రంగంలో దేశానికి దిక్సూచిలా తెలంగాణ: మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణను గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సంగారెడ్డి జిల్లా రుద్రారంలో తోషిబా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (టీటీడీఐ)లో కొత్తగా నిర్మించిన కోర్ ప్రాసెసింగ్, సర్జ్ అరెస్టర్ లైన్ సెంటర్‌లను ఆయన మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ప్రారంభించారు. ఈహెచ్‌వీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి జపాన్ రాజధాని టోక్యో పర్యటనలో టీటీడీఐతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారని, దీని ప్రకారం రూ.562 కోట్ల పెట్టుబడితో తోషిబా, తెలంగాణలోని తమ సంస్థల్లో తయారీ సామర్థ్యాన్ని విస్తరించనుందని, ఇందులో భాగంగా ఈ సెంటర్‌లను ప్రారంభించామని, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ప్లాంట్ విస్తరణకు భూమి పూజ చేశామని చెప్పారు. దీంతో మూడేళ్లలో కొత్తగా 250కి పైగా ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.తోషిబా పెట్టుబడులతో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమవుతుందని అన్నారు. తయారీ రంగంలో దేశానికి దిక్సూచిలా మారిన తెలంగాణలో కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతోనే అంతర్జాతీయ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటున్నామని చెప్పారు.

## మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:15 August : 2025 Issue:3

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# అమెరికాకు నిక్కీ హేలీ కీలక సూచన... భారత్‌తో



భారత్ విషయంలో అగ్రరాజ్యం అమెరికా వ్యవహరిస్తున్న తీరు ప్రపంచాన్ని నివ్వెరపోయేలా చేస్తోంది. మిత్రదేశం అంటూనే న్యూఢిల్లీపై అధ్యక్షుడు ట్రంప్ తన అక్కసును వెళ్లగక్కుతున్నారు. ఈ నేపథ్యంలోనే రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్నందుకు భారత్‌పై సుంకాల మోత మోగిస్తానంటూ హెచ్చరించారు. ట్రంప్ హెచ్చరికలతో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ వివాదం వేళ భారత సంతతికి చెందిన రిపబ్లికన్ నాయకురాలు నిక్కీ హేలీ యూఎస్‌కు కీలక సూచనలు చేశారు. భారత్ లాంటి బలమైన మిత్ర దేశంతో సంబంధాలను తెంచుకోకండి అంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సూచించారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయకూడదు. కానీ చైనా చేయొచ్చా అని ప్రశ్నించారు. రష్యా, ఇరాన్ నుంచి చమురు కొనుగోలుదారులో చైనా నంబర్ వన్‌గా ఉందని తెలిపారు. అలాంటిది చైనాకు మాత్రం 90 రోజుల పాటూ ఎలాంటి సుంకాలు విధించకుండా మినహాయింపు ఇవ్వొచ్చా? అని ప్రశ్నించారు. చైనాకు మినహాయింపు ఇచ్చి, భారత్ లాంటి బలమైన మిత్ర దేశంతో సంబంధాలను దూరం చేసుకోవద్దని సూచించారు.

# యూఎస్ కొత్త వీసా బాండ్ పైలట్ ప్రోగ్రామ్

యునైటెడ్ స్టేట్స్ నిర్దిష్ట దేశాల నుంచి కొంతమంది వీసా దరఖాస్తుదారులకు 12 నెలల వీసా బాండ్ పైలట్ కార్యక్రమాన్ని అమలు చేయాలని చూస్తుంది. వీసాపై యూఎస్ వచ్చి వ్యవస్థలోని నిబంధనలు ఉపయోగించుకుంటూ, ఏదో కారణాలతో అక్కడే తిష్టవేస్తున్న వారి సంఖ్య(ఓవర్ స్టే) పెరుగుతోంది. ఇది అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులకు ఆందోళన కలిగిస్తోంది. దీన్ని కట్టడి చేసేందుకు ఆగస్టు 20, 2025న ఈ ప్రోగ్రామ్‌ను అమల్లోకి తేనున్నారు. వీసాపై యూఎస్ వచ్చి వ్యవస్థలోని ఏదో కారణాలతో అక్కడే తిష్టవేస్తున్న వారి సంఖ్య(ఓవర్ స్టే) పెరుగుతోంది. ఇది అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులకు ఆందోళన కలిగిస్తోంది. 2023లో యూఎస్‌లోకి వచ్చి అక్కడే నిలిచిపోతున్న వారి సంఖ్యలో గణనీయమైన పెరుగుదల నమోదైంది. చాలా ఓవర్ స్టేలు హానికరం కానప్పటికీ, కొన్ని భద్రతా ప్రమాదాన్ని కలిగిస్తాయి. వాటిని ట్రాక్ చేయడం కష్టం. సందర్శకులు, ఇతరులు సకాలంలో దేశం వదిలి వెళ్లేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఈ ప్రమాదాలను




తగ్గించవచ్చని ఈ బాండ్ ప్రోగ్రామ్‌ను తీసుకొచ్చారు.

దీని ప్రకారం..నిర్దిష్ట దేశాలకు చెందిన బీ-1 (వ్యాపారం), బీ-2 (పర్యాటక) వీసా దరఖాస్తుదారులు రిఫండబుల్ బాండ్ సమర్పించాల్సి ఉంటుంది.

దరఖాస్తుదారుడు పుట్టిన దేశాన్ని బట్టి ఈ బాండ్ కోసం 5,000 డాలర్ల నుంచి 15,000 డాలర్ల వరకు చెల్లించాలి. పెరుగుతున్న వలసలు, జాతీయ భద్రతపై ప్రమాదాన్ని గుర్తించి వీసా నిబంధనల్లో ఈ మేరకు మార్పులు చేశారు. ఈ 12-నెలల వీసా బాండ్ పరిధిలోకి వచ్చే దేశాల వివరాలను ప్రాథమికంగా అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. అమెరికా కొత్త వీసా ప్రోగ్రామ్ పరిధిలో ప్రస్తుతానికి భారత్ ఈ జాబితాలో లేదు. ఏదేమైనా ఈ పైలట్ ప్రోగ్రామ్‌లోని అంశాలను పరిగణించి క్రమంగా ఈ విధానాన్ని ఇతర దేశాలకు విస్తరించే అవకాశం ఉన్నట్లు యూఎస్ అధికారులు సూచించారు.

వీసా అప్రూవల్ తర్వాతే బాండ్ అవసరం అవుతుంది. దరఖాస్తుదారులు యూఎస్ ట్రెజరీ ప్లాట్‌పామ్ ద్వారా బాండ్ చెల్లింపులు చేయాలి. దరఖాస్తుదారులు తమ పుట్టిన దేశాన్ని బట్టి 5,000 డాలర్ల నుంచి 15,000 డాలర్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. వీసా నిబంధనలు పాటిస్తూ, వీసా గడువు ముగియకముందే అమెరికాను వీడే ప్రయాణికులకు బాండ్ పూర్తి రీఫండ్ లభిస్తుంది. వీసా హోల్డర్ తమ వీసా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే (అనధికార ఉద్యోగం లేదా వారి వీసా పరిధినిదాటి కార్యకలాపాలు సాగిస్తే) బాండ్ జప్తు చేసుకుంటారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతీయులు పరిమితంగానే 'ఓవర్ స్టే రేట్లు' కలిగి ఉన్నారని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) గుర్తించింది. బాండ్ అవసరాలకు సంబంధించి భవిష్యత్తు నిర్ణయాలను ఈ డేటా ప్రభావితం చేస్తుంది.






# సింగపూర్ పర్యటన విజయవంతం...45వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావడం కోసం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతమైంది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. ఈ పర్యటనపై మంత్రి లోకేష్ మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన విజయవంతమైందని, ఐదేళ్లలో రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని తెలిపారు. తాము ఎంవోయూలు చేయట్లేదని, నేరుగా కార్యరూపంలోకి తెస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు పెట్టాలని జూమ్‌కాల్ ద్వారా ఆర్సెల్లార్ మిత్తల్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు కాబోతున్నట్లు వెల్లడించారు. 2019-24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు. అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది. ఆ దేశ ప్రభుత్వం చెప్పే మాటలు వినకుండా గత ప్రభుత్వం ఒప్పందాలను రద్దు చేసింది. పారదర్శకతలో సింగపూర్ అగ్రస్థానంలో ఉంటుంది. అలాంటి దేశంపై అవినీతి ముద్ర వేశారు. అమర్‌రాజా, లులు సహా పలు కంపెనీలను జగన్ తరిమేశారు. కానీ, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, ఏపీకి చంద్రబాబు ఉన్నారు. ఐటీ పటంలో విశాఖను పెట్టాలని నిర్ణయించుకున్నాం.

సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి బృందం వివిధ ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసింది. అందరితో చర్చలు జరిపింది. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం కూడా చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు.సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హెూం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించా లని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధా లను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు. సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ, ఏఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు.

దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.


సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీలో సింగపూర్ పెట్టుబడులు, వ్యాపార అభివృద్ధి అవకాశాలపై ఈ భేటీలో వీరిద్దరూ విస్తృతంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు, ముఖ్యంగా డిజిటల్, గ్రీన్ ఎనర్జీ రంగాలకు ఉన్న అపారమైన అవకాశాలను సింగపూర్ అధ్యక్షుడికి వివరించారు చంద్రబాబు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల సానుకూల వాతావరణం, నూతన పారిశ్రామిక విధానాలను తెలిపారు. ఏపీలో సింగపూర్ సంస్థలు పెట్టుబడులు పెట్టడం ద్వారా ఇరు ప్రాంతాలు లబ్ధి పొందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీతో గత భాగస్వామ్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో పరస్పర సహకారాన్ని అందించేం దుకు ఆయన సానుకూలంగా స్పందించారు. విశాఖలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు సన్నాహకంగా ఏపీ- సింగపూర్ బిజినెస్ ఫోరమ్ తరపున ఏర్పాటు చేసిన రోడ్ షో కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. సమావేశానికి సింగపూర్ కంపెనీల ప్రతినిధులతోపాటు ఏపీనుంచీ పెద్దఎత్తున ప్రతినిధులు హాజరయ్యారు.














# మలేసియాలో ఘనంగా బోనాల ఉత్సవాలు

మలేసియాలో బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి. మలేషియా తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ దేశ రాజధాని కౌలాలంపూర్‌లో బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఆ దేశంలో స్థిరపడిన తెలుగు కుటుంబాల వారు ఈ పండుగలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో బోనాలను అక్కడి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఉత్సవాలకు హాజరైన వారందరూ సహపంక్తి భోజనాలు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటే విధంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో తెలుగు కుటుంబాలతో పాటు మలేసియా కుటుంబాల వారు సైతం పాల్గొన్నారని అధ్యక్షుడు సైదం తిరుపతి తెలిపారు.



# సింగపూర్ లో ఘనంగా బోనాల జాతర

'తెలంగాణ కల్చరల్ సొసైటీ (టిసిఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భాగ్యనగరంలో ఉజ్జయిని మహంకాళి బోనాలు జరిగిన రోజున సింగపూరులో కూడా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని సభ్యులు తెలిపారు. ఈ బోనాల వేడుకలను స్థానిక 'సుంగే కేడుట్' లోని శ్రీ అరసకేసరి శివాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రముఖ సెలెబ్రిటీ సంజయ్ తుమ్మ – వాహ్ చెఫ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంజయ్ తుమ్మ గారి ఆట పాటలతో బోనాల ఊరేగింపులో అందరికీ ఉత్తేజాన్ని కలిగించారు. ఈ బోనాల ఊరేగింపులో పోతురాజులు, పులి వేషాలు, తొట్టెలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకల్లో సింగపూర్‌లో ఉన్న తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే కాకుండా.. తెలుగు వారందరితో తో కలిపి సుమారు 650 నుండి 750 మంది వరకు భక్తులు పాల్గొన్నారు.తెలంగాణ మహిళలు భక్తి శ్రద్ధలతో దుర్గాదేవికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరికి మహంకాళి తల్లి ఆశీస్సులు ఉండాలని టీసీఎస్ఎస్ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా టీసీఎస్ఎస్ వారు తొలిసారి 2017లో బోనాల పండుగను నిర్వహించి సింగపూర్ కు ఈ పండుగ ప్రాముఖ్యతని పరిచయం చేసిన రోజులను గుర్తు చేసుకొని సంతోషించారు. మన ఈ తెలంగాణ సంప్రదాయం లో ప్రధాన భూమిక పోషించే బోనాల పండుగతో ప్రేరణ పొంది తెలుగు వారందరు బోనాల వేడుకను జరుపుకోవడం సంతోషకరం అని బోనాల్లో పాల్గొన్న వారు అన్నారు. బోనాల జాతరలో పోతురాజు మరియు పులివేషాలతో జాతరకు కళ తెచ్చిన నేరెళ్ల శ్రీనాథ్, గౌడ లక్ష్మణ్, అయిట్ల లక్ష్మణ్, లక్ష్మిపతి, అరవింద్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ ఏడాది బోనం సమర్పించిన ఫ్యామిలీస్ లో రమేష్ గడప, వివేక్ బుర్గోజు, శశిధర్ రెడ్డి, నిఖిల్ ముక్కావర్, సందీప్ రెడ్డి పుట్టా, శ్వేత కుంభం, శ్రీనివాస్ గర్రెపల్లి, అలేఖ్య తడిసిన, అలేఖ్య దార, బండ శ్రీ దేవి, అనిత రెడ్డి చాడ, చీర్లవంచ రాజు, మనోహర్ సల్లా, మోతే శ్రీనివాస రెడ్డి, వేముల సురేష్, హర్షిణి కషాబోయినా, రాధాకృష్ణ ఎం.వి.ఎస్., విజయ్ అనూష, దీపా రెడ్డి మండల ఉన్నారు.

# మాటా ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

అమెరికాలో మన అమెరికన్ తెలుగు సంఘం (మాటా) ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించింది. ఫిల్లీలో, న్యూజెర్సీ, అట్లాంటాలో బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాటా అధ్యక్షుడు రమణ కిరణ్ దుద్దాగి మాట్లాడుతూ బోనాల పండుగ మన సాంస్కృతిక గౌరవానికి, ఐక్యతకు నిజమైన ప్రతిబింబం. మాటా కుటుంబ సభ్యులంతా అంకితభవంతో కలిసి కట్టుగా మన సంప్రదాయాలకు ప్రతిబింబమైన వేడుకలను జరుపుతూ ప్రతి చాప్టర్‌లో సమాజ బంధాలను బలోపేతం చేస్తున్నాం అన్నారు. ఫిల్లీ, న్యూజెర్సీ, అట్లాంటాలో జరిగిన బోనాల ఉత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అత్యంత వైభవంగా జరిగాయి. సంప్రదాయ బోనం ఊరేగింపు, పోతరాజులు, అమ్మవార్ల ప్రదర్శనలు,అలంకరించిన ప్రభల అమ్మవార్ల ఊరేగింపు, రంగురంగుల తొట్టెలు, రిథమిక్ డప్పులు, ప్రసాదం సమర్పణ, ఆకట్టుకొనే




సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఉత్సవాల విజయానికి మాటా వ్యవస్థాపకుడు శ్రీనివాస్ గనగోని, ప్రదీప్ సామల, అధ్యక్షుడు కిరణ్ కుమార్ దుద్దాగి, స్పిరిచ్యువల్ చైర్ శిరీష గుండపునేని, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గూడూరు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, గౌరవ సలహాదారులు, రీజనల్ వైస్ ప్రెసిడెంట్లు, స్టాండిరగ్ కమిటీ సభ్యులు, రీజినల్ కోఆర్డినేటర్లు, సమాజ స్వచ్ఛంద సేవకులు కృషి చేశారు.న్యూజెర్సీ ఉత్సవాన్ని స్పిరిచ్యువల్ చైర్ శిరీష గుండపునేని నేతృత్వంలోని న్యూజెర్సీ కోర్ టీమ్ నిర్వహించగా, ఫిల్లీ ఈవెంట్‌ను శ్రీధర్ గూడల ( ట్రెజరర్) బృందం సమన్వయం చేసింది. అట్లాంటా బోనాలను నాగేష్ చిలకపాటి (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్) బృందం ప్లాన్ చేసి నిర్వహించింది. ఈ బృందాలకు ప్రవీణ్ గూడూరు ( ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్), విజయ్ భాస్కర్ కలర్ ( జనరల్ సెక్రటరీ) కళ్యాణి రెడ్డి బెల్లంకొండ ( కమ్యూనిటీ సర్వీసెస్ డైరెక్టర్ ), డాక్టర్ సరస్వతి లక్కసాని ( హెల్త్ వెల్‌నెస్ డైరెక్టర్), సురేష్ కజన ( స్పోర్ట్స్ డైరెక్టర్) సహకారం అందించారు. ఈ ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని, సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ పాత్రల నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. శరణ్య దుద్దాగి, అన్విత గూడూరు, సిద్ధార్థ్ తమ్మ, ఈశాన్ తంగిరాల, సత్య నేమాన, ప్రీతి ముల్బగల్, రఘు వెస్సం, వేణు గిరి, దీపక్ కట్టా, నరేందర్ ఎర్రంగూరి, మధుసూదన్ కుంకు వంటి వారు ఈ కార్యక్రమాలకు మరింత శోభను తెచ్చారు. న్యూజెర్సీ ఉత్సవానికి ఎన్‌జే సాయిదత్త పీఠం టెంపుల్ నుంచి రఘు శర్మ శంకరమంచి, ఆలయ పూజారులు, స్వచ్ఛంద సేవకులు ఆధ్యాత్మిక సహకారం అందించాయి.న్యూజుర్సీ బోనాల వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ పాల్గొని మాటా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.అట్లాంటాలో గణేష్ ఆలయం, ఫిల్లీలో సాయి టెంపుల్ ఆఫ్ మాల్వెర్న్ సహకారాన్ని అందించాయి.




INVEST WHERE THE
FUTURE'S HEADED IN
HYDERABAD
WITH
RADHEY
GROUP
BUILT ON TRUST
A Home for New Dreams,
THE SKYE IS EXPANDING...
Towers B & C launched.
New Towers. New Hopes. New You.
A World of 100+ Amenities
RADHEY skye
2,3 & 3.5 BHK Homes
Starting at ₹98 Lakhs
@ Velimela, Kollur
9100 52 52 52
Rera: P01100006237 *T&C APPLY
From Gruhapravesam to Grand Celebrations!
4 & 5 BHK Villas
Starting at
₹5.6 CR*
28 Acres
292 Villas
220-800 Sq.Yds
3778 to 6500 Sft
101
LIMITED SIGNATURE
PRIVATE BACKYARD
VILLAS AVAILABLE
RAAGA
4&5 BHK
Private Backyard Villas
@ Velimela, Kollur
9100 76 76 76
Rera: P01100004172 *T&C APPLY

# అమెరికాలో ఘనంగా టీటీఏ... బోనాల వేడుకలు






తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) సీటెల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో బోనాలు, అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరిగాయి. బెల్లెవ్యూలోని విల్‌బర్టర్ హిల్ పార్క్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు వారు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తమకు ఎంతో మద్దతుగా నిలిచిన టీటీఏ మాజీ అధ్యక్షులు వంశీ రెడ్డి కంచరకుంట గారికి టీటీఏ సియాటెల్ ఛాప్టర్ నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈవెంట్ నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన గణేష్ మాధవ్ వీరమనేని, మనోహర్ బోడ్కే, ప్రదీప్ మెట్టుతోపాటు కార్యక్రమాన్ని అద్భుతంగా ప్లాన్ చేసిన ప్రియాంక కృష్ణకు కూడా సియాటెల్ ఛాప్టర్ కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రసాద్ సేనాపతి, లవకుమార్ రేపాల, శ్యామ్‌తోపాటు తమకు మద్దతుగా నిలిచిన కమ్యూనిటీ లీడర్లకు కూడా సియాటెల్ ఛాప్టర్ అభినందనలు తెలియజేసింది. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ఎత్తిచూపిన ఈ కార్యక్రమంలో వాలంటీర్లుగా సేవలందించిన వారిని కూడా టీటీఏ సియాటెల్ అభినందించింది.



అట్లాంటా ఛాప్టర్ ఆధ్వర్యంలో అట్లాంటాలో బోనాల జాతర అత్యద్భుతంగా జరిగింది. ఈ పండుగ అద్భుతంగా జరిగిన నేపథ్యంలో టీటీఏ వ్యవస్థాపకులు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి, ఏసీ చైర్ డాక్టర్ విజయపాల్ రెడ్డి, ఏసీ మెంబర్స్ భరత్ రెడ్డి మాదాడి, శ్రీని అనుగు, టీటీఏ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది తదితరులందరికీ టీటీఏ అట్లాంటా ఛాప్టర్ ధన్యవాదాలు తెలిపింది. భరత్ రెడ్డి మాదాడి, స్వాతి చెన్నూరి, ప్రభాకర్ మదుపతి, కార్తిక్ నిమ్మల, దీపిక రెడ్డి నల్లా, సుధీర్ కోత, వెంకట్ గడ్డం, రీజనల్ వైస్ ప్రెసిడెంట్లు దీప్తి యెలుగూరి, నిధీష్ భాస్కరుని, త్రిలోక్ గుంతుక, నర్సింగ్ వట్నాలా, స్వేత నిమ్మల, వాణీ గడ్డం, మురళీ, రోషి, శ్రీపాల్ ఇతర టీటీఏ ఆర్గనైజింగ్ టీం సభ్యులు, వాలంటీర్లకు కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేసింది.

న్యూజెర్సీ విభాగం ఆధ్వరంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. దాదాపు 1,000 మందికి పైగా ఉత్సాహవంతులైన హాజరైన ఈ వేడుకను టిటిఎ నాయకులు అద్భుతంగా నిర్వహించారు. అడ్వయిజరీ కమిటీ కో–ఛైర్ డా. మోహన్ రెడ్డి పాటలోళ్ల గారు మార్గదర్శకత్వంలో, జనరల్ సెక్రటరీ శివ రెడ్డి కొల్లా, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహ పెరుక, న్యూస్‌లెటర్ డైరెక్టర్ సుధాకర్ ఉప్పల, బోర్డు ఆఫ్ డైరెక్టర్ అరుణ్ ఆర్కల వంటి అంకితభావం కలిగిన నాయకుల నేతృత్వంలో ఈ కార్యక్రమం గొప్ప ఉత్సాహంతో, సాంస్కృతిక గౌరవంతో జరిగింది. ఈ కార్యక్రమానికి టిటిఎ అధ్యక్షులు నవీన్ రెడ్డి మల్లిపెద్ది గారి ఉత్సాహం, అభిరుచి మరింత విజయవంతం చేసాయి. ఈ వేడుకలో ఆయన ఉత్సాహభరితమైన భాగస్వామ్యానికి, నాయకత్వానికి మా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సంవత్సరం బోనాల వేడుకలు తెలంగాణ స్ఫూర్తిని నిజంగా ప్రతిబింబించాయి. డప్పుల దరువులు, పోతరాజు నృత్యం ప్రేక్షకులను నేరుగా



మహా లక్ష్మి ఆలయంలో టీటీఏ గ్రేటర్ ఫిలడెల్ఫియా బోనాలు

హైదరాబాద్‌కు తీసుకువెళ్లాయి. హైదరాబాద్ నుండి వచ్చిన శ్రీనివాస్ దండేపల్లి పోతరాజు పాత్రలో అద్భుతమైన ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయడం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. న్యూజెర్సీ నుండి పలువురు విశిష్ట కమ్యూనిటీ నాయకులకు, మహేందర్ రెడ్డి ముసుకు, శ్రీధర్ చిల్లర, పృథ్వీ రెడ్డి, మల్లారెడ్డి ఆలమల్ల, విశ్వ కలవల, రఘుశర్మ శంకరంంచి, మధు అన్నా, విలాస్ జంబూల, భగవాన్ రెడ్డి, రాజేందర్ డిచ్‌పల్లి మరియు







న్యూయార్క్ చాప్టర్ బోనాలు ఫెస్టివల్

అనేకమంది ఇతర ప్రముఖులకు వారి మద్దతు, హాజరుకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

డా. మోహన్ రెడ్డి పాటలోళ్ల గారు మరియు శైలజ పాటలోళ్ల గారికి వారి అచంచలమైన మద్దతుకు ప్రత్యేక ధన్యవాదాలు. నరేందర్ యారావా ఈవెంట్ ప్రణాళికా ప్రయత్నాలను ముందుండి నడిపించినందుకు, అలాగే తెర వెనుక అవిశ్రాంతంగా కృషి చేసిన మొత్తం కోర్ టీమ్‌కు ఈ గొప్ప వేడుక విజయవంతం కావడానికి చేసిన కృషికి ప్రత్యేక అభినందనలు. అంకితభావం కలిగిన టిటిఎ న్యూజెర్సీ కోర్ టీమ్‌కు కృతజ్ఞతలు: శివ రెడ్డి కొల్లా, నర్సింహ పెరుక, సుధాకర్ ఉప్పల, అరుణ్ రెడ్డి ఆర్కల, ఆర్‌విపిలు: రాజా నీలం, సాయిరామ్ గజల, ప్రశాంత్ నలుబందు, నరేందర్ రెడ్డి యారావా, దీపా జలగం, శంకర్ రెడ్డి వులుపల, శ్రీని మల్య, నవీన్ కోలూరు, శ్రీనివాస్ జక్కిరెడ్డి, రఘువీర్ పి, రమణా, రామకృష్ణ ఆలవకొండ, సాయి గుండూర్, రాజేంద్ర, హాసిక ఆర్కల మరియు మరెందరికో వారి కృషి ఎంతో కీలకమైనది. మా అద్భుతమైన మహిళా బృందానికి హృదయపూర్వక అభినందనలు, వారి కృషి ఈ కార్యక్రమాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళింది: శైలజ పాటలోళ్ల గారు, దీపా జలగం, నవ్య రెడ్డి, శైలజ ఉప్పల, వాణి పెరుక, కవిత యారావా, హరిత ఆర్కల, జ్యోత్స్న నలుబందు, స్రవంతి అవలూరి, కళ్యాణి మరియు మరెందరో.

బోనాల వేదికను ఇంత అందంగా అలంకరించిన దీప జలగం గారికి నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మీ అందమైన అలంకరణలు మరియు బోనాల నైవేద్యాల తయారీ వేడుకకు ప్రామాణికతను, వెచ్చదనాన్ని తీసుకువచ్చాయి. ఈ కార్యక్రమం సాంప్రదాయ బోనాల అలంకరణలు, కుటుంబ సభ్యుల చురుకైన భాగస్వామ్యం, పోతరాజు యొక్క ఉత్సాహభరితమైన ఉనికి మరియు న్యూయార్క్ లైఫ్, నిహి ఫుడ్స్ నుండి ఆథరేయపురం పూతరేకులు వంటి విక్రేతలతో కూడిన శక్తివంతమైన షాపింగ్ స్టాల్స్‌తో సుసంపన్నమైంది. శ్రీ గురువాయూరప్పన్ దేవాలయ



టీటీఏ ఇండియానాపోలిస్ చాప్టర్ బోనాలు మరియు అలై-బలై ఫెస్టివల్




టీటీఏ డల్లాస్ చాప్టర్ బోనాలు పండుగ

యాజమాన్యం మరియు ట్రస్టీలకు, ముఖ్యంగా మహేందర్ రెడ్డి ముసుకు, శ్రీనివాస్ తొడుపునూరి, అన్నా రెడ్డి, రామకృష్ణ మరియు శ్రీనివాస్‌లకు ఈ కార్యక్రమాన్ని సాఫీగా, విజయవంతంగా నిర్వహించడంలో వారి అమూల్యమైన మద్దతు మరియు సహకారానికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

టిటిఎ తమ గ్రాండ్ స్పాన్సర్ డా. మోహన్ రెడ్డి పాతలోళ్ల గారికి మరియు ఈవెంట్ స్పాన్సర్‌లు: మహేందర్ రెడ్డి ముసుకు గారు, నవ్య రెడ్డి (నిహి ఫుడ్స్) మరియు టిటిఎ న్యూజెర్సీ నాయకత్వానికి వారి ఉదారమైన విరాళాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మా విక్రేతలు ఏక్తా పరేఖ్ (న్యూయార్క్ లైఫ్), సన్‌షైన్ కలెక్షన్స్ జ్యువెలరీ మరియు శ్వేత ఆరేపల్లి (అంజని డిజైనర్స్ ఎల్‌ఎల్‌సి) లకు వారి భాగస్వామ్యానికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# తానా 'సాహిత్యంలో హాస్యం' కార్యక్రమం విజయవంతం




తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహించిన “సాహిత్యంలో హాస్యం” నవ్వుల జల్లులు కురిపించింది. తానా సాహిత్యవిభాగం–‘తానా ప్రపంచసాహిత్యవేదిక’ ఆధ్వర్యంలో “నెల నెలా తెలుగు వెలుగు” పేరిట గత 5 సంవత్సరాలకు పైగా, ప్రతి నెలా ఆఖరి ఆదివారం సాహిత్య సదస్సులు నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా ఆదివారం నిర్వహించిన 82వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్యసమావేశం “సాహిత్యంలో హాస్యం” (2వ భాగం) “ప్రముఖ రచయితల హాస్యరచనా వైభవం” చాలా ఉల్లాస భరితంగా, ఆద్యంతం నవ్వులతో నిండింది. తానా నూతన అధ్యక్షులు డా. నరేన్ కొడాలి మాట్లాడుతూ “తానా ఎన్నో దశాబ్దాలగా తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళా వికాసాలకోసం అవిరళకృషి చేస్తోందని, తన పదవీకాలంలో తానా సంస్థ స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకునే దిశగా పయనించడం సంతోషంగాఉందని, అందరి సహకారంతో సంస్థ ఆశయాలను సాకారం చేయడానికి తాను కట్టుబడి ఉన్నానని అన్నారు. తెలుగు భాష, సాహిత్యాల పరిరక్షణ, పర్యాప్తిలో తానా పూర్వాధ్యక్షులు, తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు అయిన డా. ప్రసాద్ తోటకూర నేతృత్వంలో గత 5 సంవత్సరాలకు పైగా సాగుతున్న ఈ సాహిత్య కృషి ఎంతైనా కొనియాడదగ్గదని, ఈ నాటి కార్యక్రమంలో పాల్గొంటున్న అతిథులందరకూ స్వాగతం అంటూ సభను ప్రారంభించారు.”

తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. “డా. నరేన్ కొడాలి తానా అధ్యక్ష పదవీకాలం ఫలవంతం కావాలని, తానా సంస్థను ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకువెళ్లడానికి ఆయనకు అందరూ సహకరించాలని కోరారు. ప్రస్తుత సాహిత్య చర్చాంశం గురించి ప్రస్తావిస్తూ – తెలుగు సాహిత్యంలో కథ, కవిత, నవల, నాటకం, వ్యాసం మొదలైన అన్ని ప్రక్రియలలోనూ హాస్యం పుష్కలంగా పండిందని అన్నారు. జీవితంలో వత్తిడిని తగ్గించేందుకు హాస్యం మిక్కిలి దోహదపడుతుందని, సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో ఉన్న హాస్యాన్ని అందరూ ఆస్వాదించవచ్చును అన్నారు.”గౌరవఅతిథిగా విచ్చేసిన తెలుగువేద కవి, ప్రముఖ సినీగీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు–సాహిత్యంలో వివిధ హాస్య ఘట్టాలను వివరించి నవ్వించారు. విశిష్టఅతిథులుగా పాల్గొన్న ప్రముఖ చలనచిత్ర కథా, సంభాషణా రచయిత్రి, సినీ విమర్శకురాలు బలభద్రపాత్రుని రమణి – సుప్రసిద్ధ స్త్రీవాద రచయిత్రి, విమర్శకురాలు రంగనాయకమ్మ పండించిన హాస్యాన్నిబీ ప్రముఖ చిత్రకారుడు, కార్టూనిస్ట్, నృత్య రూపకాల రచయిత, కథా, సంభాషణా రచయిత బ్నిం నరసింహారావు పేరుతో ఉన్న వివిధ ప్రముఖ రచయితలు సృష్టించిన హాస్యాన్ని ‘గాంధ్రింపులు మానిన హాస్యాలుగా ప్రముఖ కవి, రచయిత, విమర్శకుడు, కార్టూనిస్టు సుధామ – ప్రముఖ హాస్యకథా రచయిత్రి, నవలా రచయిత్రి పొత్తూరి విజయలక్ష్మి రచనలలోని హాస్యాన్ని ప్రముఖ కథా, నవలా రచయిత్రి, దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి మనుమరాలు అయిన లలిత రామ్ – తెనాలి రామకృష్ణుడు, దేవులపల్లి కృష్ణశాస్త్రిల సాహిత్యంలోని హాస్యాన్ని కర్నూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖాధ్యక్షురాలు డా. వి. వింధ్యవాసినీ దేవి సుప్రసిద్ధ హాస్య రచయిత మునిమాణిక్యం నరసింహారావు రచనలలోని హాస్యాన్నిబీ ప్రముఖ హాస్యనటుడు, రచయిత, ఉపన్యాసకుడు అయిన డా. గుండు సుదర్శన్, ప్రముఖ హాస్య రచయిత శ్రీరమణతో తనకున్న సాంగత్యం, శ్రీరమణ సాహిత్యంలో హాస్యం ప్రముఖ రచయిత, సినీనటుడు, దర్శకుడు కాశీ విశ్వనాద, ప్రముఖ రచయి-ంతలు వేటూరి సుందర రామమూర్తి, పైడిపల్లి సత్యానంద్, కొడకండ్ల అప్పలాచార్యులు సృష్టించిన హాస్యరీతుల్ని ఇలా పాల్గొన్న అతిథులందరూ వేర్వేరు రచయితలు పండించిన హాస్యాన్ని అద్భుతంగా ఆవిష్కరించి అందరిని కడుపుబ్బ నవ్వించారు. తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు చిగురుమళ్ళ శ్రీనివాస్ తన వందన సమర్పణలో కార్యక్రమం యావత్తూ హాస్యరస ప్రధానంగా సాగిందని, పాల్గొన్న అతిథులకు, సహకరించిన ప్రసార మాధ్యమాలకు, తానా కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.




# ఆస్ట్రేలియాలో ఘనంగా బోనాల జాతర

ఆస్ట్రేలియాలో ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. మెల్‌బోర్న్ నగరంలో రాక్బ్యాంక్ దుర్గ మాత టెంపుల్‌లో మెల్‌బోర్న్ బోనాలు సంస్థ ఆధ్వర్యంలో బోనాల జాతర ఘనంగా జరిపారు. పోతురాజుల ఆట, పాటలు, యువకుల నృత్యాలతో దుర్గా మాత ఆలయంలో ఎంతో సందడి చేసారు. తెలంగాణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి బోనాలు, తొట్టెల సమర్పించుకుని తమ మొక్కును చెల్లించుకున్నారు. భారత దేశానికి చెందిన వివిధ రాష్ట్రాల ప్రజలు బోనాల పాటలకు చేసిన నృత్యాలు, నాట్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెల్‌బోర్న్ బోనాలు సంస్థ నిర్వాహకులు తెలంగాణ మధు, రాజు వేముల, దీపక్ గద్దె, ప్రజీత్ రెడ్డి కోతిలను ఈ వేడుకలకు హాజరైన వివిధ సంఘాల నాయకులు అభినందించారు.

# హాంకాంగ్‌లో కార్గిల్ విజయ్ దివస్

హాంకాంగ్‌లో కార్గిల్ విజయ్ దివస్ సురభి ఏక ఎహసాన్ కార్యక్రమం వైభవంగా ముగిసింది. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు చిత్ర లేఖనం, హిందీలో కవితలు, గీత రచనల పోటీలు నిర్వహించారు. దేశం కోసం ఏమైనా చేయాలనే చిన్న నాటి కోరిక నెరవేర లేదని, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ కాలేజీలో సీటు దక్కలేదని టోరీ వ్యాఖ్యాత జయ పీసపాటి తెలిపారు. ఆ కల సాకారం చేసే అవకాశం టోరీ రేడియో వ్యాఖ్యతగా లభిస్తుందని ఊహించలేదన్నారు.

తన రేడియో షో పేరు జై హింద్ అని, ఈ పేరు ఎంచుకున్నందుకు రెండు కారణాలు ఉన్నాయన్నారు. జై హింద్ లో అనేక హెూదాల్లో పనిచేసిన విశ్రాంత సైనికులు, వీర నారీలతో పరిచయాలు, త్రిదళాల కుటుంబాలకు సేవలు అందజేసే స్వచ్ఛంద సేవా సంస్థలతో పరిచయాలు చెయ్యడం జరిగిందన్నారు. వీరిలో కొందరు కార్గిల్ యుద్ధంలోనూ సేవలు అందించిన వారున్నారన్నారు. కార్గిల్ విజయ్ దివస్ సురభి ఏక ఎహసాన్ ప్రారంభించి తొమ్మిది ఏళ్లు అయిందన్నారు. తన రేడియో షో ముఖ్య ఉద్దేశం సైనికుల జీవితాలను వారి కుటుంబ త్యాగాలను సామాన్య పౌరులకు తెలియజేసే ప్రయత్నమన్నారు. అందుకు టోరీ రేడియో యాజమాన్యం, శ్రోతలు ఎంతో ప్రోత్సాహం ఇచ్చారని తెలిపారు. ఆ స్ఫూర్తితో పుష్కర కాలంగా జై హింద్ షో చేస్తున్నట్లు జయ పీసపాటి తెలిపారు. ఈ ఏడాది సురభి ఏక ఎహసాన్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు చిత్రలేఖనం పోటీలు, మన జాతీయ భాష హిందీలో కవితలు, గీత రచనల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత తాత్కాలిక కాన్సుల్ జనరల్ సురభి గోయల్, భారతీయ గోరా రెజిమెంట్ విశ్రాంత జవాన్లు వచ్చారు. టచ్ సెంటర్ రీజినల్ డైరెక్టర్ మిస్ కోనీ వాంగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సురభి గోయల్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం ద్వారా భారతీయ పౌరులను ఒక తాటి పైకి తీసుకొచ్చి దేశ రక్షకుల గురించి అవగాహన కల్పించడాన్ని ఎంతగానో ప్రశంసించారు.



# వాషింగ్టన్ డీసీలో డా.సి.నారాయణరెడ్డి జయంతి వేడుకలు

అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సిలో ప్రముఖ కవి, జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డా. సి. నారాయణ రెడ్డి 94వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తానా, పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భానుప్రకాష్ మాగులూరి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత్రి దివాకర్ల రాజేశ్వరి, గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా, అధికార భాషా సంఘ అధ్యక్షులుగా, సినీ గేయ రచయితగా అనేక బాధ్యతలు సినారె నిర్వహించారని అన్నారు. తెలుగు సాహిత్యంలో, మకుటం లేని మహారాజుగా వెలుగొందారని ప్రశంసించారు. తెలుగు కవిత్వాన్ని కొత్త పుంతలు తొక్కించటమే కాక, అనేక నూతన ప్రక్రియలను ఆవిష్కరించి, తెలుగు సాహితీ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. మానవుడు ప్రకృతిపై ఆధిపత్యం సాధించాలనే తపన అనేక అనర్థాలకు కారణమయ్యిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నక్షత్రం వేణు, వనమా లక్ష్మి నారాయణ, పునుగువారి నాగిరెడ్డి, బండి సత్తిబాబు, దుగ్గి విజయ భాస్కర్, చల్లా సుబ్బారావు, మేకల సంతోష్ రెడ్డి, సామినేని వెంకటేశ్వరరావు, పయ్యావుల చక్రవర్తి, చామర్తి శ్రావ్య, కొత్తూరి కామేశ్వరరావు, బోనాల రామకృష్ణ, చిట్టెపు సుబ్బారావు, చెరుకూరి ప్రసాద్, పలువురు ప్రవాస తెలుగువారు పాల్గొన్నారు.






# అమెరికాలో భారత సంతతి మహిళకు.. అత్యున్నత పదవి

అమెరికాలోని ఒహియో రాష్ట్ర సొలిసిటర్ జనరల్‌గా భారత సంతతి న్యాయవాది మధురా శ్రీధరన్ నియమితులయ్యారు. అమెరికాలో 2003లో దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిన ఒహియో వర్సెస్ ఈపీఏ కేసు విషయంలో సుప్రీంకోర్టులో శ్రీధరన్ వాదనలు వినిపించారు. వృత్తిపరంగా గొప్ప గుర్తింపును అందుకుంటున్న ఆమెపై అమెరికాలోని కొంతమంది సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున ట్రోలింగ్ చేస్తున్నారు. తన పేరు, సాంప్రదాయ పద్ధతుల్లో నుదుటిన బొట్టును ధరించటం, ఆమె వారసత్వాన్ని ప్రస్తావిస్తూ ద్వేషపూరిత ట్రోలింగ్‌కు పాల్పడటం చర్చనీయాంశమైంది. కాగా, దీనిపై ఒహియో అటార్నీ జనరల్ డేవ్ యోస్ట్ స్పందిస్తూ, సొలిసిటర్ జనరల్‌గా శ్రీధరన్ నియామకంపై హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాదిగా ఆమె అర్హతలను ప్రశంసించారు.

# శాన్ జోస్‌లో ఐసీఏసీ ప్రారంభం... ఇంటి వద్దకే !

అమెరికాలోని శాన్ జోస్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయులకు కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, శాన్ ఫ్రాన్సిస్కో తీపి కబురు అందించింది. శాన్ జోస్‌లో ఇండియన్ కాన్సులర్ అప్లికేషన్ సెంటర్‌ను (ఐసీఏసీ) అమెరికాలో భారత రాయబారి (అంబాసిడర్ ఆఫ్ ఇండియా ఇన్ యూఎస్ఏ) వినయ్ క్వాత్రా వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రారంభోత్సవ సమయంలో కాన్సుల్ జనరల్ డాక్టర్ శ్రీకర్ రెడ్డి, భారతీయ దయాస్పొరా నాయకులు కూడా ఉన్నారు. ఆగస్టు 1 నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయని క్వాత్రా పేర్కొన్నారు. ఇక్కడి ప్రవాస భారతీయులకు కాన్సులేట్ సేవలను ఇంటివద్దకే తీసుకువచ్చామని, ఆ సేవలను మరింత విస్తరించేందుకే ఐసీఏసీని ప్రారంభించామని తెలిపారు. బోస్టన్, కొలంబస్, డల్లాస్, డెట్రాయిట్, అడిసన్, ఓర్లాండో, రాలీ, శాన్ జోస్.. మొత్తం 8 నగరాల్లో దీనిని ప్రారంభించనున్నామని ఆయన చెప్పారు. ఈ కొత్త ఇండియన్ కాన్సులర్ అప్లికేషన్ సెంటర్ల ద్వారా కాన్సులర్ సేవలు మరింత విస్తరిస్తామని తెలిపారు. ఐసీఏసీ ద్వారా కాన్సులర్ సేవలను మరింత వేగంగా అందిస్తామన్నారు. భారతీయ డయాస్పోరాకు కాన్సులేట్ సేవలను సులభతరం చేయబోతున్నామని చెప్పారు. శాన్ జోస్‌లో పాస్‌పోర్ట్, వీసా, ఓసీఐ, పవర్ ఆఫ్ అటార్నీ, బర్త్ అండ్ మ్యారేజ్ సర్టిఫికేట్స్, అటెస్టేషన్స్, ఎన్‌వోఆర్‌ఐ, పీసీసీ (విదేశీయుల కోసం), లైఫ్ సర్టిఫికెట్(నాన్ పెన్షన్) తదితర సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఫార్మ్ ఫిల్లింగ్, ఫొటోగ్రాఫ్స్, ఫొటోకాపీ, రిటర్న్ కొరియర్ తదితర సేవలను ఎటువంటి అదనపు రుసుము చెల్లించకుండానే అందించనున్నారు. ఆగస్టు 1 నుండి అన్ని ఇండియన్ కాన్సులర్ అప్లికేషన్ సెంటర్లు సోమవారం నుంచి శనివారం వరకూ తెరిచి ఉంటాయి. అపాయింట్‌మెంట్ ద్వారా ఈ సేవలు పొందవచ్చు.



# ప్రపంచంలోనే భారతీయులు అత్యధికం: ఐరాస



ఏ దేశంలో చూసినా భారతీయులే కనబడుతున్నారు. విదేశాల్లో మనవారు అంతమంది ఉన్నారా? అన్న అనుమానం మీకు ఎప్పుడైనా కలిగిందా? మీ అనుమానం నిజమే. ఐక్యరాజ్యసమితి వెల్లడించిన గణాంకాలు కూడా ఆ విషయాన్నే నిర్ధారిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వలసదారుల్లో అత్యధికం భారతీయులే అని ఐరాస వెల్లడించింది. 2024 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 1.85 కోట్ల మంది ప్రవాస భారతీయులు ఉన్నట్టు, ఇది ప్రపంచ వలసదారుల్లో 6 శాతం అని తెలిపింది. ఒకప్పుడు సౌదీ అరేబియా, పాకిస్థాన్ దేశాలకే పరిమితమైన భారతీయ వలస సముదాయం ఇప్పుడు పశ్చిమ దేశాలకు బదిలీ అయ్యింది. పశ్చిమాసియాలోని ఇండియన్ డయాస్పొరాను తీసుకుంటే యూఏఈలోని మొత్తం జనాభాలో 40 శాతం (ఇంచుమించు మూడో వంతు) భారతీయ వలసదారులే ఉన్నారు. ఇక అమెరికాలో ఇండో అమెరికన్లు రెండో అతిపెద్ద ఆసియన్ గ్రూప్‌గా ఉన్నారు. మొదటి స్థానంలో చైనీస్ అమెరికన్లు ఉన్నారు.




# జిడబ్ల్యుటిసిఎస్ ఆధ్వర్యంలో పికెల్ బాల్ టోర్నమెంట్

అమెరికా రాజధాని ప్రాంతం వేదికగా స్వర్ణోత్సవ సంస్థ, బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం (జిడబ్ల్యుటిసిఎస్) ఆధ్వర్యంలో పికెల్ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను దిగ్విజయంగా నిర్వహించామని ఆ సంఘం అధ్యక్షులు రవి అడుసుమిల్లి వెల్లడించారు. ఈ టోర్నమెంట్‌లో అన్ని వయస్సు వారు వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్నారు. దైనందిన జీవితంలో క్రీడలు ముఖ్య భాగమని, అందుకే ఈ మధ్య కాలంలో బాగా ప్రాచుర్యం పొందిన పికెల్ బాల్ క్రీడల పోటీని తొలిసారిగా నిర్వహించామని పేర్కొన్నారు. తానా, ఆటా కార్యవర్గ సభ్యులు ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఆదిత్య, శశాంక్ ప్రథమ, తరిధ్, అర్ష్ ద్వితీయ స్థానాల్లో విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ, దాతలు, మీడియా వారికి, అలాగే ఈ కార్యక్రమ సమన్వయకర్తలు రాజేష్ కాసారనేని, సుశాంత్ మన్నే, శివాజీ మేడికొండ, విజయ్ అట్లూరి, శ్రీధర్ వాసిరెడ్డి, దుర్గా కొడాలిలకు ఈ సంస్థ అధ్యక్షులు రవి అడుసుమిల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే యువత కోసం సంస్కృతీ, భాష వేదికగా మరిన్ని కార్యక్రమాలతో ఈ ఒరవడిని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.



# ప్రజలని కష్టకాలంలో ఆదుకునేది చంద్రబాబే : ప్రవాసాంధ్రులు

సాటి మనిషి కష్టాన్ని గుర్తించింది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబేనని పలువురు ప్రవాసాంధ్రులు అన్నారు. అమెరికా రాజధాని మెట్రో ప్రాంతంలో భాను మాగులూరి ఆధ్వర్యంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ప్రవాసాంధ్రుల తల్లిదండ్రులు సత్కరించారు. ఈ సందర్భంగా గోనుంట్ల కోటేశ్వరావు, మన్నవ సుబ్బారావు, చల్లా జక్కి రెడ్డి, భాను మాగులూరి మాట్లాడారు. మానవ నాగరిక వికాసంలో పుస్తక పఠనం అత్యంత ప్రధానమైనదని చెప్పారు. మానవత్వంతో తెలుగుదేశం ప్రభుత్వం దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు దేశంలో ఎక్కడ లేని విధంగా, పెన్షన్లు పంపిణీ చేస్తోంది. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోంది. దివ్యాంగులకు పార్టీలో ప్రాధాన్యత నిచ్చారు. దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు, 10 వేలు, 15 వేలు చొప్పున పింఛను ఇచ్చి ఆదుకుంటున్నారు. భగవంతుడు మనకిచ్చిన శక్తిని, యుక్తిని, సంపద, అధికారాన్ని సమాజ హితానికి ఖర్చు పెట్టాలి. మంచిపుస్తకం మంచి నేస్తంతో సమానం. అన్ని రకాల ఆధునిక ప్రసార మాధ్యమాల కన్నా పుస్తకం గొప్పదనేది అందరం గ్రహించాలి అని వక్తలుసూచించారు. ఈ కార్యక్రమంలో చామర్తి శ్రావ, వనమా లక్ష్మీనారాయణ, బోనాల రామకృష్ణ, దొప్పలపూడి అరుణ్ కుమార్, నంబూరి చంద్రనాథ్, చల్లా సుబ్బారావు, పునుగువారి నాగిరెడ్డి, బండి సత్తిబాబు పాల్గొన్నారు.

# వర్జీనియాలో ఘనంగా తెలుగు ఆడపడుచుల గోరింటాకు పండుగ



ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని అమెరికాలోని వర్జీనియాలో తానా ఆధ్వర్యంలో ఆడపడుచుల గోరింటాకు పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తానా సాంస్కృతిక విభాగం కో ఆర్డినేటర్ సాయిసుధా పాలడుగు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, సీనియర్ పాత్రికేయుడు డీవిఎన్ ప్రసాద్, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో స్థానిక తెలుగు మహిళలు పాల్గొన్నారు. అందరూ గోరింటాకు పెట్టుకున్నారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి. ఏ దేశంలో ఉన్నా మన సంస్కృతి, సంప్రదాయాల్ని కాపాడుకోవడంలో తెలుగు మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తారని తానా సాంస్కృతిక విభాగం కో ఆర్డినేటర్ సాయిసుధా పాలడుగు పేర్కొన్నారు. అమెరికాలో తెలుగు వారి జీవన విధానం, సంస్కారం, పండుగల్ని భావితరాలకు తెలియజేయడం కోసం, భాష కట్టుబొట్టుల్ని కాపాడడం కోసం తానా ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆమె తెలిపారు.

మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ అమెరికాలోని తెలుగుదనాన్ని ఒక వేదిక మీదకు తీసుకు వచ్చి అమ్మ భాషకు, తెలుగు జాతికి గుర్తింపు, గౌరవాన్ని తానా తీసుకొచ్చిందని ప్రశంసించారు. ఒక జాతి అస్థిత్వాన్ని, ప్రత్యేకతను చాటి చెప్పేది మాతృభాషేనని స్పష్టం చేశారు. మాతృభాషను విస్మరించిన ఏ జాతి మనగుడ సాగించ లేదన్నారు. అనేక జాతులు మాతృభాషను విస్మరించి కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేశారు. ఇది చరిత్ర చెప్పే సత్యమన్నారు. భాష సాంస్కృతిక వారధి అని అభివర్ణించారు. అందుకే మాతృభాష, మృత భాష కాకూడదని ఇక్కడి ప్రవాసాంధ్రులు చేస్తున్న కృషి అభినందనీయని పేర్కొన్నారు. తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి మాట్లాడుతూ అయిదు దశాబ్దాల తానా సుదీర్ఘ ప్రయాణంలో అనేక ఎత్తుపల్లాలు, మరెన్నో ఆటుపోట్లు తట్టుకుని సగర్వంగా నిలబడి తన ఉనికిని చాటుకుందన్నారు. భవిష్యత్తులో 50 వసంతాలకు చేరుకోనున్న సందర్భంగా న భూతో న భవిష్యతి అన్న రీతిలో తెలుగు వారికి కీర్తి దశదిశలా వ్యాప్తి చేసేలా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రవాసాంధ్రులు వీటిలో భాగస్వాములై విజయవంతం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుధీర్ కొమ్మి, జానీ నిమ్మలపూడి, రాజేష్ కాసరనేని, అనిత మన్నవ, శ్రీవిద్య సోమ, కవిత చల్లా, త్రిలోక్ కంతేటి, సాయి బొల్లినేని, సత్య సూరపునేని, ఉమాకాంత్ , అనీల్ ఉప్పలపాటి, రవి అడుసుమిల్లి, భాను మాగులూరి, శాంతి పారుపల్లి పాల్గొన్నారు.





# కళారత్న కేవీ సత్యనారాయణకు ఆటా ఆధ్వర్యంలో సన్మానం



డల్లాస్ నగరంలో ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ నాట్యకళాకారుడు 'కళారత్న కేవీ సత్యనారయణ గారిని కళా రంగానికి నాట్య రంగానికి చేస్తున్నసేవలకు అభినందిస్తూ అమెరికా తెలుగు సంఘం(ఆటా) ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమాన్ని సంయుక్త కార్యదర్శి శారద సింగిరెడ్డి నిర్వహణలో ప్రారంభించారు. ఆటా ప్రెసిడెంట్ ఎలెక్ట్ సతీష్ రెడ్డి స్వాగతం పలుకుతూ కేవీ సత్యనారాయణ గారికి ఆటా తో ఉన్న అనుబంధాన్ని ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. తర్వాత తానా పూర్వ అధ్యక్షులు శ్రీ తోటకూర ప్రసాద్ కేవీ సత్యనారాయణ గారు చిన్నతనం నుండి ఇప్పటివరకు సాధించిన విజయాలు సన్మానాలు సత్కారాలు వారి కళా ప్రదర్శన గూర్చి వివరము గా తెలియజేస్తూ ప్రసంగించి, కేవీ సత్యనారాయణ గారిని అభినందించారు. ఆటా సన్మాన పత్రమును ఆటా ప్రెసిడెంట్ ఎలెక్ట్ సతీష్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శారద సింగిరెడ్డి మరియు బోర్డ్ ఆఫ్ ట్రస్టీ రఘువీర్ మరిపెద్ది, ఆటా కార్యవర్గ బృంద సభ్యులు కేవీ సత్యనారాయణ గారికి ప్రదానం చేశారు. తదనంతరం కేవీ సత్యనారయణ గారు తనకు జరిగిన సన్మానానికి ఆటా బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తన జీవితంలో జరిగిన ముఖ్య ఘటనలను,గురువులతో ఉన్న సంబంధాన్ని, పెద్దల ఆశీస్సులను, సినీ జీవితం గురించి మాట్లాడారు. కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా యువత ప్రదర్శించిన సంగీత నృత్యాలు నిలిచాయి. నెల నెలా తెలుగు వెన్నెల సాహిత్య సభ వార్షికోత్సవములో కేవీ సత్యనారయణ ప్రదర్శించిన కాలార్చనకు ప్రేక్షకులనుంచి విశేష ప్రశంసలు లభించాయి. ఆటా సభ్యులు గోలి బుచ్చిరెడ్డి, రామ్ అన్నాడి, శ్రీకాంత్ జొన్నల,శ్రీనివాస్ రెడ్డి కేలం, మాధవి మెంట, సుమన బీరం, నీరజ పడిగెల, సుమ ముప్పాల, హరిత కేలం, మరియు ఇతర సంఘ ప్రముఖులు పురిమిండి నరసింహా రెడ్డి, చిన సత్యం వీరనపు తదితరులు పాల్గొన్నారు. ఆటా ప్రెసిడెంట్ ఎలెక్ట్ సతీష్ రెడ్డి గారు రెండు తెలుగు రాష్ట్రాల్లో 2025 డిసెంబర్ మాసములో జరగబోయే ఆటా సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి మాట్లాడుతూ ఆటా వేడుకలకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారు రావాలని ఆహ్వానించారు. నాట్యకళకు సేవచేసె వ్యక్తులకు ఇటువంటి గౌరవాలు కొనసాగలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ముగించారు.





# డల్లాస్‌లో “అద్వైతం-డాన్స్ ఆఫ్ యోగా”

డల్లాస్‌లో ప్రముఖ నాట్యగురు స్వాతి సోమనాథ్ బృందంతో “అద్వైతం–డాన్స్ ఆఫ్ యోగా” కూచిపూడి నృత్యం కన్నుల పండుగగా జరిగింది. “అద్వైతం – యోగా నృత్యం” – ప్రపంచ శాస్త్రీయ నృత్యాల చరిత్రలో మొదటిసారిగా యోగా, భారతీయ శాస్త్రీయసంగీతం యొక్క ఏడు స్వరాలు, ఆ స్వర చిహ్నాల కలయిక ఈ అంశంలో వినూత్నంగా చూపబడింది. మానవ శరీరంలో మూలాధారంతో ప్రారంభమై సహస్రారంతో ముగుస్తుంది. 7 శక్తి కేంద్రాలు నాట్యశాస్త్రం యొక్క వివిధ నృత్య భంగిమలతో చూపించబడ్డాయి. ‘తెలుగు కవన నర్తనం” – తెలుగు భాషా సాహిత్యం, కవిత్వం, సంగీతానికి ముఖ్యమైనది. త్యాగరాజస్వామి కృతి ‘ఎందరో మహానుభావులు’, ‘ఎంకి నాయుడు బావ’ యుగళగీతం, అన్నమయ్య ‘బ్రహ్మం ఒక్కటే’, విశ్వనాథ వారి ‘కిన్నెరసాని’, మంగళంపల్లి బాలమురళి గారి ‘తిల్లానాతో’ మొదలై భక్త రామదాసు పాటలతో తెలుగుసాహిత్యంలోని వాగ్గేయకారులకు, కవులకు నివాళితో గురు స్వాతి సోమనాథ్, కొర్రా బలరాం, నిమ్మల అంజలి లు చేసిన కూచిపూడి నృత్యహేల అందర్నీ మంత్రముగ్ధుల్ని చేసింది. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ కూచిపూడి నాట్య రంగంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన నాట్య గురు, శ్రీకాకుళం జిల్లాలో నెలకొనిఉన్న ‘సంప్రదాయం కూచిపూడి గురుకులం’ డైరెక్టర్ అయిన స్వాతి సోమనాథ్ తన శిష్యులైన కొర్రా బలరాం, నిమ్మల అంజలి లు చేసిన వివిధ నృత్య ప్రదర్శనలు రెండు గంటలపాటు ఆహుతులను అలరించాయి అన్నారు. స్వాతి సోమనాథ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆలోచనలమేరకు శ్రీకాకుళం జిల్లాలో 11 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో నెలకొల్పబడిన ‘సంప్రదాయం కూచిపూడి గురుకులం’ ప్రపంచంలోనే తొలి కూచిపూడి గురుకులం అని, వివిధ ప్రాంతాల నుంచి అనేకమంది విద్యార్థినీ, విద్యార్థులు శ్రద్ధాసక్తులతో నాట్యం నేర్చుకుంటూ కూచిపూడి  నాట్యంలో డిగ్రీలు సంపాదించుకుని, దేశ విదేశాలలో తమ ప్రతిభా పాటవాలను చూపుతున్నారని, ఇటీవల డిట్రాయిట్ లో జరిగిన తానా మహా సభలకు ఆహ్వానం అందుకుని తొలిసారి అమెరికాలో అడుగుపెట్టిన పిల్లలకు డాలస్ నగరంలో డా. ప్రసాద్ తోటకూర, వారి బృందం చూపిన ఆదరణ ఎన్నటికీ మరువలేనిది అంటూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు గంటల పాటు కన్నుల పండుగగా సాగిన నాట్యవిభావరి లో “శ్రీ గణనాథం” – త్యాగరాజ కృతి కనకాంగి రాగం, ఆది తాళంలో ఉన్న వినాయకుడి స్తుతితో ప్రారంభమైంది. “ఒక పరి ఒక పరి”  ఖరహర ప్రియ రాగం, ఆది తాళంలో అన్నమాచార్య కీర్తన శ్రీ వేంకటేశ్వర స్వామి అందాన్ని వర్ణిస్తుంది. ముదురు రంగులో అలమేలుమంగ సరసమైన ఛాయతో మెరుపుల పరంపరతో ఆలింగనం చేయబడిన చీకటిమేఘంతో పోల్చబడింది. “క్షీర సాగర శయన”  దేవ గాంధారి రాగం, ఆది తాళాల్లో ఉన్న ఈ త్యాగరాజ కృతి – గజేంద్ర మోక్షం, ద్రౌపది వస్త్రాపహరణం అంశాలలో చక్కగా చూపబడింది.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరైన భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అధికార ప్రతినిధి పాతూరి నాగభూషణం మాట్లాడుతూ “మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, సంగీతం, సాహిత్యం, కళలను నిరంతరం ప్రోత్స హిస్తున్న డా. తోటకూర ప్రసాద్ నేతృత్వంలో యింతటి గొప్ప కార్యక్రమాన్ని ఈ రోజు ఏర్పాటు చేసినందులకు వారిని, మహాత్మాగాంధీ మెమోరియల్, తానా, ఆటా, టిపాడ్, ఇండియా అసోసియేషన్, ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్షిప్ కౌన్సిల్ సభ్యులను ప్రత్యేక అభినందనలు అన్నారు. ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్న పిల్లలను చేరదీసి కూచిపూడి నాట్యంలో ఎంతో అకుంటిత దీక్షతో ఆణిముత్యాలను తయారుచేస్తున్న స్వాతి సోమనాథ్ కృషి ఎంతో కొనియాడదగ్గది అని ప్రశంసించారు.

ప్రముఖ కూచిపూడి నాట్యగురు కళారత్న కె.వి సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతి సోమనాథ్ తో చిరకాల పరిచయం అని, ఇద్దరం కలసి కొన్ని ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేశామని, ఈ రోజు డాలస్ లో కలుసుకోవడం ఆనందంగా ఉందని, కూచిపూడి నాట్యాన్ని ఉన్నత స్థితికి తీసుకు వెళ్ళే ఆమె కృషి సఫలీకృతం కావాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు.గౌరవ అతిథులుగా విచ్చేసిన బీజేపీ నాయకులు పాతూరి నాగభూషణం, నాట్యగురు కె.వి సత్యనారాయణలు వివిధ సంఘాల నాయకులతో కలసి నాట్య గురు స్వాతి సోమనాథ్, కొర్రా బలరాం, నిమ్మల అంజలిలలను ఘనంగా సన్మానించారు.



# మలేషియాలో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

మలేషియాలో  బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను  ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా చేశారు. అనంతరం మలేషియా బీఆర్ఎస్ అధ్యక్షుడు మారుతీ కుర్మ మాట్లాడుతూ కేటీఆర్ హయాంలో తెలంగాణకు భారీగా ఐటీ పెట్టుబడులు, పారిశ్రామిక ప్రాజెక్టులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో టైర్-2 పట్టణాలకు ఐటీ హబ్‌లను విస్తరింపజేశారని తెలిపారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రవాసులు, మలేషియా బీఆర్ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఆస్ట్రేలియాలో  బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు  ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి కాసర్ల ఆధ్వర్యంలో  సిడ్నీ, మెల్బోర్న్, కాన్బెర్రా, బ్రిస్బేన్, అడిలైడ్ పట్టణాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిడ్నలో రాజేష్ రాపోలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రాజేష్ రాపోలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి 10 సంవత్సరాల పాటు బంగారు తెలంగాణ ను సాధించే దిశగా కృషి చేసిన కేటీఆర్ పాత్ర చరిత్లో నిలిచిపోతుందన్నారు.  పార్టీ ఓడిన, గెలిచిన బీఆర్ఎస్ ఆస్ట్రేలియా ఎప్పటికీ పార్టీ తోనే ఉంటుందని తెలిపారు.గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా సిడ్నీలో రవీందర్ చింతామణి ఆధ్వర్యంలో పలువురు రక్తదానం చేశారు. ఈ వేడుకలలో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా కోర్ కమిటీ నాయకులు రవీందర్ చింతామణి, పరశురాం ముత్తుకూల్ల, చిరాన్ పురంశెట్టి, మధుకర్ సుతారి, శ్రీనివాస్ సుతారి, రాజకుమార్ నరేట్టి,  లివింగ్‌స్టన్ చిట్టిపల్లి, సాయి గుప్త  పాల్గొన్నారు.



# పంచ మహా సహస్రావధాని డా. మేడసాని మోహన్ గారిచే సింగపూర్ లో రామాయణ ప్రవచనామృతం



"శ్రీ సాంస్కృతిక కళాసారథి" సంస్థ ఆధ్వర్యంలో సింగపూర్లో, పంచ మహా సహస్రావధాని డా. మేడసాని మోహన్ గారిచే శ్రీమద్రామాయణ వైశిష్ట్యంపై మూడు రోజులపాటు ఏర్పాటు చేయబడిన ప్రత్యేక ప్రవచన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

సింగపూర్ దేశపు నాలుగు మూలల నివసించే తెలుగువారందరికీ అందుబాటులో ఉండేలా 5 వేరు వేరు వేదికలలో 5 భాగాలుగా, 15 గంటలపాటు మొత్తం రామాయణంలోని 7 కాండలు మరియు రామాయణ ప్రాశస్త్యంపై సోదాహరణంగా సవివరంగా డా. మేడసాని మోహన్ గారు ప్రవచించారు. 5 వేదికలలోనూ సుమారు 250 మంది తెలుగువారు పాల్గొనగా 'సింగపూర్ తెలుగు టీవీ'వారి సాంకేతిక నిర్వహణలో ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేయబడింది, ఆన్లైన్ ద్వారా దాదాపుగా 2000 మంది పైగా వీక్షించారు. వాల్మీకి రామాయణంలోని సంస్కృత శ్లోకములు, తెలుగులో రామాయణ కల్పవృక్షము, భాస్కర రామాయణము వంటి వాటినుండి తెలుగు పద్యములు కూడా ఉదహరిస్తూ, కథను ఆసక్తికరంగా వర్ణిస్తూ, రామాయణంలో నిక్షిప్తమైన ఎన్నో అంశాలను, జీవన విధానానికి తోడ్పడే నైతిక సూత్రాలను కూడా రామాయణ గాథతో మేళవించి, పిల్లలు పెద్దలు అందరినీ ఆకట్టుకునే విధంగా మేడసానివారు తమ ప్రవచనం అందించారు.

ప్రొఫెసర్ బి వి ఆర్ చౌదరి రాజ్యలక్ష్మి దంపతులు డాక్టర్ మేడసాని మోహన్ గారికి ఆతిథ్యమీయగా, మొదటి వేదిక పంగోల్ రివర్వేల్ కాండోలోను, రెండవ వేదిక బర్గండీ క్రెసెంట్ లోను, మూడవ వేదిక మెల్విల్ కాండోలోను, నాలుగవ వేదిక క్యాన్బ్రా కాండోలోను, 5వ వేదిక జూబిలీ రోడ్ లోను ఏర్పాటు చేయబడ్డాయి. ఈ వేదికలతో పాటు 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు చౌదరి గారి గృహంలో నిత్య సుందరాకాండ పారాయణం కార్యక్రమం కూడా ఘనంగా కొనసాగడం అందరికీ ఆనందాన్ని కలిగించింది. 15వ తేదీ రామ పట్టాభిషేకంతో ఈ పారాయణం సుసంపన్నం అవుతుంది.

"సంస్థ సభ్యులు రాధిక మంగిపూడి, సుబ్బు పాలకుర్తి ఈ సభలకు వ్యాఖ్యానం చేయగా, ప్రొ. బి వి ఆర్ చౌదరి దంపతులు, సౌభాగ్యలక్ష్మీ రాజశేఖర్ తంగిరాల దంపతులు, సుబ్బు పాలకుర్తి మాధవి దంపతులు, సత్య జాస్తి సరిత దంపతులు, రామాంజనేయులు చామిరాజు రేణుక దంపతులు, రంగా ప్రకాష్ కాండూరి తేజశ్విని దంపతులు ఈ 5 వేదికల ఏర్పాటలో సహకరించారని, మరి ఎంతో మంది దాతలు అన్నదానానికి ఆర్థిక సహాయం అందించారని" తెలుపుతూ వారందరికీ సంస్థ అధ్యక్షులు కవుటూరు రత్నకుమార్ సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ అయిదువేదికలలో రామనామ కీర్తనలు ఆలపించిన గాయనీమణులు కృష్ణకాంతి , స్నిగ్ధ ఆకుండి, సౌభాగ్యలక్ష్మి తంగిరాల, కాండూరి శ్రీసన్వి, శ్రీధన్వి, షర్మిల చిత్రాడ లకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు. సింగపూర్ తెలుగు సమాజం పూర్వ అధ్యక్షులు ప్రకాశరావు దంపతులు, రంగా రవి దంపతులు, సీనియర్ సభ్యులు లక్ష్మీనారాయణ దంపతులు తదితరులు పాల్గొన్న ఈ సభలో, సింగపూర్ తెలుగు టీవీ నిర్వాహకులు గణేశ్న రాధాకృష్ణ కాత్యాయని దంపతులు, సత్య జాస్తి కార్యక్రమానికి సాంకేతిక సహకారం అందించారు. సంస్థ సభ్యులు పాతూరి రాంబాబు, శ్రీధర్ భారద్వాజ్, రామాంజనేయులు చామిరాజు, గుంటూరు వెంకటేష్ తదితరులు కార్యక్రమ నిర్వహణలో సహకరించారు.






# అమెరికాలో ఘనంగా టీడీఎఫ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరమ్ (TDF) 25 వసంత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమెరికా కాలిఫోర్నియాలోని మిల్పిటాస్ ఇండియా కమ్యూనిటీ సెంటర్ లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెలంగాణ అభివృద్ధి , సంక్షేమం కోసం 25 ఏళ్లుగా టీడీఎఫ్ సేవలందిస్తోంది. ప్రగతి తెలంగాణం పేరిట నిర్వహించిన ఈ వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండియా నుండి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో తెలంగాణ జానపదాలు, బోనాల వేడుకలు ఆకర్షించాయి. కార్యక్రమాలు అన్నీ తెలంగాణ సంస్కృతిని వైభవాన్ని ప్రతిబింబించేలా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండియా నుండి శుభాకాంక్షలు తెలుపగా ఏంఎల్సి ప్రో. కోదండరాం, మాజీ ఎంపీ ఆత్మచరణ్ రెడ్డి, విద్యా శాఖా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, శాన్ ఫ్రాన్సిస్కో ఇండియా కౌన్సిల్ జనరల్ డా. K. శ్రీకర్ రెడ్డి, ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా , ఏం వీ ఫౌండేషన్ నేషనల్ కన్వీనర్ వెంకట్ రెడ్డి, టెక్నికల్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డా. ఏం వీ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

టీడీఎఫ్ మూడు రోజుల వేడుకలు: టీడీఎఫ్ అమెరిక చైర్మన్ మురళి చింతలపాటి , అధ్యక్షుడు శ్రీనివాస్ మణికొండ, కన్వీనర్ మహీంద్ర రెడ్డి గూడూరు , కో కన్వీనర్ సుజేందర్ ప్రొద్దుటూరీ వేడుకలు నిర్వహించగా ఇందులో బిజినెస్ ఫోరమ్స్, పొలిటికల్ ఫోరమ్, స్టార్ అప్ ఫోరమ్, విసన్ తెలంగాణ 2050 వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఈ వేడుకల్లో పలు రంగాల్లో రాణించిన వారికి టీడీఎఫ్ అవార్డులతో సత్కరించింది. రాష్టానికి చెందిన డా. దివేశ్ అనిరెడ్డి, డా. గోపాల్ రెడ్డి గాదెల, లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డ్స్ అందుకోగా. టి రామ్ చంద్రారెడ్డి టీడీఎఫ్ లైఫ్ టైమ్ ఫిలంత్రపీ అవార్డు అందుకున్నారు. సోషల్ ఇంపాక్ట్ పార్టనర్ అవార్డు గ్లోబల్ ప్రగతి సంస్థ ఫౌండర్ డా. అలోక్ అగర్వాల్, డా. సంగీతకు అందజేశారు. టీడీఎఫ్ పూర్వ అధ్యక్షురాలు కవిత చల్లా ఘనంగా సత్కరించారు.



# స్టార్ హీరో హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ వార్ 2

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కలిసి లీడ్ రోల్స్ లో నటించిన చిత్రం వార్ 2. యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో ఎన్టీఆర్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించాడు. ఈ సినిమాలో భారీ యాక్షన్ స్టంట్స్ ఉంటాయని, అలాగే హృతిక్ – ఎన్టీఆర్ మధ్య ఫైట్ ఎపిసోడ్లు సినిమాకు కీ హైలైట్స్ గా ఉంటాయని అంటున్నారు. ట్రైలర్ రిలీజ్ సహా ఈ చిత్రం అన్ని పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా లాంఛనాలను పూర్తి చేసుకుంది. ఆగస్టు 14న విడుదలకు సిద్ధమవుతోంది. అయితే రన్ టైమ్ లో హిందీ, తెలుగు వెర్షన్ ల మధ్య కాస్త తేడా ఉందనుంది. హిందీ వెర్షన్.. తెలుగు వెర్షన్ కంటే రెండు నిమిషాలు ఎక్కువ నిడివి ఉండనుంది. ఈ సినిమా యష్ రాజ్ ఫిల్మ్స్ ఫ్రాంచైజీ నుండి కొత్త సినిమాగా రానుంది. ఈ సినిమా యష్ రాజ్ సంస్థ భారీ బడ్జెట్ తో నిర్మించింది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన వార్ 2 చిత్రంలో కియారా అద్వానీ కథానాయికగా నటించింది. వార్ 2 చిత్రం తారక్ నటిస్తున్న తొలి హిందీ చిత్రం కావడంతో తెలుగు ప్రేక్షకుల్లో ఈ మూవీపై భారీ స్థాయిలో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్స్ సినిమాపై అంచనాలు మరింత పెంచాయి. మరోవైపు పాన్ ఇండియా రేంజ్‌లో ఎన్టీఆర్ ఫాలోయింగ్ ఎప్పటికప్పుడు పెరుగుతోంది. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకున్న తారక్, ఇప్పుడు బాలీవుడ్ గ్రీక్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి 'వార్ 2' అనే మాస్ స్పై యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించడం తెలుగు ఇండస్ట్రీకి సెన్సేషన్ అయింది. టాలీవుడ్, బాలీవుడ్ హైప్‌ను కలిపి తెరపై మాస్ మ్యాజిక్ క్రియేట్ చేయడానికి ఎన్టీఆర్ రెడీ అవుతున్నాడు. ఎన్టీఆర్ మాత్రం తన సాహసాన్ని మరోసారి నిరూపించుకున్నాడు. హృతిక్ లాంటి స్టార్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేయడం వల్ల వచ్చే ఛాలెంజ్‌లను స్వీకరించాడు.





# పెద్ది మూవీలో మరో టాప్ హీరోయిన్ సమంత?

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెలిసిందే. వృద్ధి సినిమాస్ జనిర్మిస్తున్న చిత్రమిది. సినిమాపై ఇదివరకే వచ్చిన గ్లింప్స్ ఎంత రచ్చ చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ సినిమాకోసం రామ్ చరణ్ గెటప్ మొత్తం మార్చేశాడు. హ్యాండ్స్, బైసెప్స్ లాంటివి కాస్త గట్టిగానే పెంచుతున్నాడు. ఇందుకు సంబంధించిన ఓ ఫొటోని తాజాగా సోషల్ మీడియాలో చరణే పోస్ట్ చేశాడు. ఇది చూసిన అభిమానులు.. ఈసారి ఈ సినిమా హిట్టవుతుందని అంటున్నారు. దాంతో పాటు ఈ సినిమాలో హీరోయిన్ గా జాన్వీకపూర్ నటిస్తుండటంతో అందరి చూపులు వీరిద్దరి కాంబినేషన్ ఎలా వర్క్‌వుట్ అవుతుందో అని ఎదురు చూస్తున్నారు. జాన్వీ కపూర్ టాలీవుడ్ డెబ్యూ 'దేవర'లో గ్లామరస్ పాత్రలోనే కనిపించింది. కానీ తంగ పాత్రలో నటనకు అంతగా స్కోప్ కనిపించలేదు. హీరోతో కాంబినేషన్ సన్నివేశాలు కూడా చాలా పరిమితంగానే ఉన్నాయి. అలా తారక్ తో జాన్వీకి రొమాంటిక్ సన్నివేశాలు చేసే ఛాన్స్ కు దూరమైంది. కానీ 'పెద్ది'లో మాత్రం రామ్ చరణ్ తో రొమాన్స్ కి ఏమాత్రం కొదవలేదన్నది తాజా అప్డేట్. బుచ్చిబాబు కూడా రొమాంటిక్ డైరెక్టరే. హీరోయిన్లను అందంగా ఆవిష్కరించంలో దిట్టే అని తొలి సినిమా 'ఉప్పెన'తోనే ప్రూవ్ చేసాడు. కృతి శెట్టిని వెండి తెరపై అందంగా ఆవిష్కరించిన తీరుకు యువత ఫిదా అయింది. సినిమాలో హీరో–హీరోయిన్ మధ్య మాంచి రొమాంటిక్ సాంగ్ కూడా ఉంటుంది. ఇప్పుడా ఛాన్స్ పెద్దిలో కూడా తీసుకున్నట్లు కనిపిస్తుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. దాంతో ఈ సినిమా టైటిల్ ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఇందులో ఉత్తరాంధ్ర నేపథ్యంలో ఓ సాంగ్ ప్లాన్ చేశారని కొద్దిరోజులుగా వార్తలొస్తున్నాయి. ఈ ప్రత్యేక గీతంలో సమంత కనిపించనుందని టాక్ నడుస్తోంది. గతంలో వీరిద్దరూ 'రంగస్థలం' సినిమాలో చిట్టిబాబు, రామలక్ష్మీ పాత్రల్లో మెరిశారు.

# భాగ్యశ్రీకి వరుస ఛాన్స్‌లు...

'మిస్టర్ బచ్చన్'తో తెలుగులో అరంగేట్రం చేసిందీ భాగ్యశ్రీ బోర్సే. ఆ సినిమా పెద్దగా ఆడకపోయినా ఆమెకు మాత్రం కావాల్సినంత గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఇండస్ట్రీలో లక్కీయెస్ట్ హీరోయిన్ ఎవరంటే అందరూ భాగ్యశ్రీ బోర్సే పేరే చెబుతున్నారు. చూడగానే ఆకట్టుకునే చక్కటి రూపం, స్క్రీన్‌ప్రజెన్స్‌తో ఈ మరాఠీ సుందరి యువత హృదయాల్ని గెలుచుకుంది. ఎన్నో ఆశలతో తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. మాస్ మహారాజ్ రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ సినిమాలో నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. తొలి సినిమా ఫ్లాప్ అయితే హీరోలు ఎలాగోలా నెట్టుకు రాగలరు.. కానీ హీరోయిన్లకు మాత్రం అవకాశాలు దక్కడం కష్టమే. అయితే మిస్టర్ బచ్చన్ డిజాస్టర్ అయినప్పటికీ భాగ్యశ్రీ అందాలతో కుర్రాళ్లు పిచ్చెక్కిపోయారు. దీంతో ఆమెకు అవకాశాలు క్యూకట్టాయి. ఈ క్రమంలోనే కింగ్‌డమ్‌లోనూ అవకాశం దక్కింది. రామ్ పోతినేనితో ఆంధ్రా కింగ్ తాలూకాలోనూ వచ్చింది. కాగా ఇటీవల విజయ్ దేవరకొండ సరసన నటించిన 'కింగ్‌డమ్' చిత్రం విజయాన్ని సాధించడంతో ఆమెకు మంచి అవకాశాలు వస్తున్నాయి. మరోవైపు రామ్



సరసన 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రంలో కూడా నటిస్తున్నది. నాని 'ప్యారడైజ్' చిత్రంలో కూడా భాగ్యశ్రీబోర్సే కథానాయికగా నటిస్తోందని అంటున్నారు. ఈ చిత్రానికి శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్, దగ్గుబాటి రానా మల్టీస్టారర్‌గా వస్తున్న చిత్రం 'కాంత'. ఈ సినిమాకు తమిళ దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. కింగ్‌డమ్ ఫేం భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ పతాకాలపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 1950 మద్రాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం మానవ బంధాలు, సామాజిక మార్పులతో గొప్ప అనుభూతిని పంచేలా ఉంటుందని దర్శకుడు ఇప్పటికే ప్రకటించాడు.

భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్న మరో చిత్రం హీరో రామ్ పోతినేని కథానాయకుడిగా రూపొందుతున్న కమర్షియల్ ఎంటైర్టైనర్ 'ఆంధ్రాకింగ్ తాలూకా'. మహేశ్‌బాబు.పి దర్శకుడు. ప్రతిష్టాత్మక మైత్రీమూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది.

# రాధే కన్‌స్ట్రక్షన్స్ నుండి లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్స్




## కొల్లూరులో లాండ్ మార్క్ ప్రాజెక్ట్ గా 'రాధే స్కై'

**ప్రశాంతమైన వాతావరణంలో నివాసం ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరూ ముందుగా చూసేది రాధే కన్‌స్ట్రక్షన్స్ నిర్మాణాల వైపే. ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌లో చక్కని అనుభవం ఉన్న ఈ సంస్థ.. ఎన్నో ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి కస్టమర్లచే శభాష్ అనిపించుకుంది. తాజాగా ల్యాండ్ మార్క్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌గా రాధే స్కై ను సంస్థ చేపట్టింది.**

స్కై అనేది రాధే కన్‌స్ట్రక్షన్స్ యొక్క సోదర సంస్థ మరియు హైదరాబాద్‌లోని ఉత్తమ అపార్ట్‌మెంట్ బిల్డర్లలో ఒకటైన క్లౌడ్స్‌వుడ్ కన్‌స్ట్రక్షన్స్ అభివృద్ధి చేసిన ఒక ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్, ఇది హైదరాబాద్ నివాసితులకు కోకాపేట సమీపంలో అత్యుత్తమ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లను సరసమైన ధరలకు అందించడం, ఇది హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన లగ్జరీ అపార్ట్‌మెంట్‌లుగా మారడం ఖాయం. ఓఆర్ఆర్‌కు ఆనుకుని కోకాపేట్‌కు అత్యంత చేరువలో 10 ఎకరాల విస్తీర్ణంలో 7 టవర్లలో ఈ ప్రాజెక్టును బెస్ట్ గ్రీనరీ ప్రాజెక్టుగా డెవలప్ చేస్తున్నారు. ఎక్సలెంట్ కనెక్టివిటీ ఉన్న కొల్లూరులో బెస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో డెవలప్ అవుతోన్న ఈ ప్రాజెక్ట్‌ను ప్రెస్టిజియస్‌గా చేపట్టినట్లు రాధే కన్‌స్ట్రక్షన్స్ అంటోంది.

రాధే స్కై ప్రాజెక్టులో ఒక్కో టవర్‌ను 23 అంతస్తుల్లో డెవలప్ చేస్తున్నారు. మొత్తం 7 టవర్లలో 14 వందల 19 ఫ్లాట్స్ ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. 2 బీహెచ్‌కేలో 1,325 ఎస్ఎఫ్‌టీ నుంచి 1,350 ఎస్ఎఫ్‌టీ విస్తీర్ణంలో ఫ్లాట్స్ అందుబాటులో ఉన్నాయి. 3 బీహెచ్‌కేలో 1,715 నుంచి 2,300 ఎస్ఎఫ్‌టీ విస్తీర్ణంలో ప్రాపర్టీలు అందుబాటులో ఉన్నాయి. ఇక 3.5 బీహెచ్‌కేలో 2,595 నుంచి 2, 610 ఎస్ఎఫ్టీల్లో ఫ్లాట్లను సిద్ధం చేస్తున్నారు. ఈ రెసిడెన్షియల్ ప్రాజెక్టులో పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ప్రతి టవర్‌లోనూ 5 సెల్లార్లను నిర్మిస్తున్నారు. రాధే స్కై ప్రాజెక్టులో గ్రీనరీతో పాటు 80కి పైగా ఎమినిటీస్‌ను రాధే కన్‌స్ట్రక్షన్స్ అందిస్తుంది. మొత్తం ఎమినిటీస్‌లో 30కి పైగా క్లబ్ హౌజ్ ఎమినిటీస్.. 30కి పైగా అవుట్ డోర్ ఎమినిటీస్, 20కి పైగా స్టిల్ట్ ఎనిమిటీస్‌ను సంస్థ అందిస్తోంది. రెండు లక్షల ఎస్ఎఫ్టీలో క్లబ్ హౌస్ ఈ ప్రాజెక్ట్‌కు హైలైట్‌గా చెప్పొచ్చు. టెన్నిస్ కోర్టు, బాస్కెట్ బాల్ కోర్టు, అవుట్‌డోర్ టేబుల్ టెన్నిస్, క్రికెట్ ప్రాక్టీస్ కోర్టు, అవుట్‌డోర్ జిమ్, సైకిల్ ట్రాక్ పాటు జాగింగ్ ట్రాక్, చిల్డ్రన్ ప్లే ఏరియా, కో-వర్కింగ్ స్పేస్ తదితర ఎమినిటీస్‌ను వరల్డ్ క్లాస్ ఎమినిటీస్‌తో డెవలప్ చేస్తున్నారు. ఇక క్లబ్ హౌజ్‌లో 150 సీటింగ్ సామర్థ్యంతో మల్టీపర్పస్ హాల్, 6వందల కెపాసిటీతో బంకెట్ లాన్.. బిజినెస్ లాంజ్, కాన్ఫరెన్స్ హాల్, రీడింగ్ లాంజ్, రూఫ్‌టాప్ స్విమ్మింగ్ పూల్, ఇండోర్ గేమ్స్, డబుల్ హైట్ ప్రివ్యూ థియేటర్ తదితర సౌకర్యాలు ఉన్నాయి. రాధే స్కై ప్రాజెక్టు వ్యయం విషయంలో రాజీపడకుండా కస్టమర్లకు కావాల్సిన వరల్డ్ క్లాస్




ఎమినిటీస్‌ను రాధే కన్‌స్ట్రక్షన్స్ అందిస్తోంది. మరిన్ని వివరాలకోసం...
https://radheyconstructions.com/skye/

---




## ఆకట్టుకునే సౌకర్యాలతో రాధే రాగా విల్లాస్

రాధే రాగా అనే ఈ ప్రాజెక్టు కొల్లూరులో 28 ఎకరాల్లో ఉన్న గార్డెన్ విల్లాల ప్రాజెక్టు ఇది. ఈ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులో 292 లగ్జరీ విల్లాలు ఉన్నాయి, ప్లాట్ పరిమాణాలు 220 నుండి 800 చదరపు గజాల వరకు ఉంటాయి.' ఇది తెలంగాణలోని సంగారెడ్డి (జిల్లా) లోని వెలిమెల సమీపంలో ఉన్న ల్యాండ్‌మార్క్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు గా కనిపిస్తాయి.

సాన్సియా రాగా అనేది హెచ్‌డిఎంఎ పరిమితుల్లోకి వచ్చే 28 ఎకరాల భూమిలో విస్తరించి ఉన్న విలాసవంతమైన ఈ గార్డెన్ విల్లా ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్‌లో 220 చదరపు గజాల నుండి 800 చదరపు గజాల వరకు మరియు 3600 చదరపు అడుగుల నుండి 6500 చదరపు అడుగుల వరకు అంతర్నిర్మిత విస్తీర్ణంలో 292 లగ్జరీ విల్లాలు నిర్మించబడతాయి. ప్రకృతి ప్రసాదించిన సంపన్నమైన మరియు రాజీలేని జీవనశైలిని మీకు అందించడానికి రూపొందించబడిన సాన్సియా రాగాలోని మీ ఇల్లు హైదరాబాద్‌లోని ఈ నివాస ప్రాజెక్టుల విభాగంలో ఎల్లప్పుడూ మీరు కోరుకునే సౌకర్యాలతో కనిపిస్తుంది. విశాలమైన ఫ్లోర్ ప్లాన్‌లు, మెత్తటి ఇంటీరియర్‌లు మరియు 10,000 చదరపు అడుగులకు పైగా ఇండోర్ మరియు అవుట్‌డోర్ సౌకర్యాల యొక్క ఆదర్శప్రాయమైన మిశ్రమాన్ని అందిస్తున్నారు

**ఎన్నో సౌకర్యాలను ఇందులో కల్పించారు.**


ప్రాజెక్ట్ సైనేజ్ వాల్, లైటింగ్‌తో అనుసంధానించబడిన రెయిన్ షెల్టర్, ఇంటిగ్రేటెడ్ స్ట్రీట్ లైటింగ్‌తో కూడిన పైలాన్, ఇంటర్‌లాకింగ్ పేవర్‌లు, పేవర్‌లతో డ్రైవ్‌వే కోబ్లెస్టోన్ పేవర్‌లు, ఫ్లవర్ బెడ్‌తో అవెన్యూ రీస్, దట్టమైన పుష్పించే పొదలు, పేవర్‌లతో ప్రధాన ప్రవేశం, ఫ్లవర్ బెడ్‌తో భద్రతా క్యాబిన్, శిల్పంతో ప్రవేశ ద్వీపం, ప్రామాణికం కాని స్కేటింగ్ రింక్, సీటింగ్‌తో లాన్, బస్ లే బై, బస్ స్టాప్, సాంప్రదాయేతర ఆట పరికరాలతో కూడిన మౌండ్ గార్డెన్, ఓపెన్ సీటింగ్ ప్లాజాతో పెవిలియన్, అవుట్‌డోర్ ఫిట్‌నెస్ స్టేషన్, పార్టీ లాన్  బ్యాక్‌డ్రాప్ వాల్‌తో స్టేజ్, పార్టీ లాన్ - అవుట్‌డోర్ సర్వీస్ ఏరియా టెర్రస్డ్ సీటింగ్, పేవ్డ్ ఏరియా, పెర్గోలాతో పార్టీ లాన్ ఏరియాకు ప్రవేశం, కోబ్లెస్టోన్‌లతో జీబ్రా క్రాసింగ్ జాగింగ్ ట్రాక్, చెట్లు మరియు పొదలతో కూడిన లాన్ మౌండ్, దట్టమైన మొక్కలు నాటడం, కాబానాజి స్విమ్మింగ్ పూల్ (పెద్దలు మరియు పిల్లలు), ఫిట్‌నెస్ స్టేషన్‌తో నీడ ఉన్న ప్రాంతం, గుట్టలతో కమ్యూనిటీ స్థలం, పెట్ పార్క్, మెండరింగ్ పాత్ వేతో అవెన్యూ ప్లాంటేషన్, పెవిలియన్ కింద సీటింగ్ 6' విశాలమైన మార్గం, పిల్లలు ఆడుకునే ప్రాంతం, యాంఫిథియేటర్, మట్టిదిబ్బలతో కూడిన గ్రిడ్ ట్రీ పిట్స్, బీచ్ స్టైల్ వాలీబాల్ కోర్టు, ప్రామాణికం కాని బాస్కెట్‌బాల్ - ఫుట్‌సల్ కోర్టు, తాటి తోటలతో కూడిన మధ్యస్థం, 60' రోడ్ ఎండ్ - నమూనా చెట్టుతో కూడిన లాన్, 30' రోడ్ ఎండ్ - నమూనా చెట్లతో కూడిన లాన్, క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్, నీడ ఉన్న చెట్ల కింద సీటింగ్ ప్లాజా, పెద్దల సీటింగ్ ప్లాజా పెవిలియన్ కింద సీటింగ్, టెన్నిస్ కోర్టు, నీడ ఉన్న పచ్చికతో కూడిన పిక్నిక్ స్పాట్, 13' బగ్గర్ మార్గం, పచ్చిక సేవలు, కమ్యూనిటీ ఫ్రేమింగ్, యోగా పెవిలియన్ లాన్ వంటి సౌకర్యాలు ఇందులో కనిపిస్తాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలకోసం వెబ్ సైట్‌ను చూడండి.
https://radheyconstructions.com/project-raaga/


ASBL LOFT

# WHY GACHIBOWLI?

LUXURY 3BHKS AT ₹1.84 Cr


Property Rates in Financial District, Gachibowli have increased by **54% in the last 5 years.**




Growing IT hub in Gachibowli fuels employment growth, driving demand for residential housing.

Gachibowli property rates show a significant rise recently, good for resale and rental opportunities






080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761


WHAT MAKES ASBL LOFT
'BEST-IN-THE-SEGMENT'
ASBL
LOFT
Massive
55,000 sq. ft.
with World-Class Amenities
HIGHEST in the segment
CEILING HEIGHT
BIGGEST in the segment
LIVING ROOM
ROOM-SIZED
balcony
Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761